# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
prajakshetram.in



రిపోర్టర్లు కావలెను
ప్రజాక్షేత్రం
కాల్ : 9177920459



సంపుటి: 01 | సంచిక: 327 | హైదరాబాద్ | బుధవారం | 14-05-2025 | పేజీలు: 08




## మన సత్తా చూపించాం

**పాక్‌ను నిద్రపోనివ్వలేదు**

న్యూక్లియర్
బ్లాక్ మెయిల్‌కు భయపడం
భారత్ వైపు
కన్నెత్తి చూస్తే వినాశనమే
త్రివిధ దళాలకు
నా సెల్యూట్
ఆదంపూర్ బేస్
క్యాంపులో ప్రధాని మోదీ



2

## పాకిస్తాన్ ను నమ్ముతున్నారు గాని

# రేవంత్ రెడ్డిని నమ్మడం లేదు

రైతులు తమ పంట
అమ్ముకోవడానికి యుద్ధం చేస్తున్నారు..
ధాన్యం రాశులను గాలికి వదిలేసి అందాల
రాసుల చుట్టూ సీఎం తిరుగుతున్నారు..
నేను క్రమశిక్షణ గల పార్టీ కార్యకర్తను..
నా లీడర్ కేసీఆర్: మాజీమంత్రి హరీశ్ రావు
ప్రభుత్వాన్ని నడపడం అంటే ప్రతిపక్షాలపై
దుమ్మెత్తిపోసినంత సులువు కాదు



2

## ఇందిరమ్మ రాజ్యం, ప్రజా పాలన

# ప్రజల కోసమే

- తులారం ప్రాజెక్టు, బయ్యారం చెరువును రైతులకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేస్తాం
- యువతకు ఉపాధి కల్పించేందుకు తొమ్మిది వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకం
- ఇందిరా సౌర గిరిజన వికాసం పథకంతో 12,500 కోట్లతో రైతులకు నీటి వసతులు
- రూ.22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- 21 వేల కోట్లతో రుణమాఫీ
- 90 లక్షల లబ్ధిదారులకు 13 వేల కోట్లతో సన్న బియ్యం పథకం
- ప్రజల కోసం పనిచేస్తున్న ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పోల్చాలని కుట్ర చేస్తుంది
- మహబూబాబాద్ జిల్లా పర్యటనలో డిప్యూటీ సీఎం భట్టి



2

## కాంగ్రెస్ ప్రభుత్వంపై వరుస పోరాటాలకు

# సిద్ధం కావాలి..

తెలంగాణను పీడిస్తున్న
కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధం కావాలి..
హామీలు అమలు చేయకుండా మోసం
చేస్తున్న కాంగ్రెస్ ద్రోహాన్ని ప్రజలకు తెలపాలి..
కాంగ్రెస్ అరాచకాలను
ఒక్క బీఆర్ఎస్ పార్టీ ఎదుర్కొంటుంది: కేటీఆర్




2



## చార్మినార్ వద్ద తలుక్కు మన్న తారలు

రెడ్ కార్పెట్ తో అధికారుల స్వాగతం
సంప్రదాయ అరబ్బీ మర్ఫా సంగీతం
చార్మినార్ ప్రాంతాలను సెల్ ఫోన్ లో బంధించిన
మిస్ వరల్డ్ పోటీదారులు
అనంతరం చౌమల్లా ప్యాలెస్ లో విందు
హాజరైన సీఎం, సీఎం కుటుంబ సభ్యులు
మంత్రులు పొన్నం, జూపల్లి, హీరో నాగార్జున



2

## హరీష్ రావు అబద్ధాలు

# మానుకో

యాసంగిలో ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం రికార్డు
ఇప్పటి వరకు కొనుగోళ్లు 65 శాతం పూర్తి
ప్రభుత్వం కొనుగోలు
చేసిన ధాన్యం విలువ 9,999.36కోట్లు
ఇప్పటి వరకు ప్రభుత్వం చెల్లించింది 6,671 కోట్లు
యాసంగి లోనూ సన్నాలకు 500 బోనస్
చెల్లించాల్సిన బోనస్ మొత్తం రూ.767 కోట్లు



2

## ఈ నెల 15 నుంచి 26 వరకు కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు.

ఈ నెల 15వ తేదీన సరస్వతి పుష్కరాలను
ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి..
సరస్వతీ మాత విగ్రహం ఆవిష్కరణ,
గోదావరి హారతి కార్యక్రమాన్ని చేయనున్న సీఎం..



2

## ఆసుపత్రుల నిర్మాణం ఆలస్యం..

## మండిపడిన మంత్రి కోమటిరెడ్డి

సూపర్ స్పెషాలిటీ
ఆసుపత్రుల నిర్మాణం
ఆలస్యం అవుతుండడంపై
మంత్రి అసహనం..
కుంటిసాకులతో
నిర్మాణాలను ఆలస్యం
చేయడంపై మంత్రి
కోమటిరెడ్డి ఆగ్రహం..



2

# ఆసుపత్రుల నిర్మాణం ఆలస్యం.. మండిపడిన మంత్రి కోమటిరెడ్డి

- సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణాలపై మంత్రి కోమటిరెడ్డి సమీక్ష..
- ఆసుపత్రుల నిర్మాణం ఆలస్యం అవుతుండడంపై మంత్రి అసహనం..
- కుంటిసాకులతో నిర్మాణాలను ఆలస్యం చేయడంపై మంత్రి కోమటిరెడ్డి ఆగ్రహం..




**హైదరాబాద్ మే 14(ప్రజాక్షేత్రం):**

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణాలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్ అండ్ బీ శాఖ ఉన్నతాధికారులు వికాస్ రాజ్, హరి చందన, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టీనా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆసుపత్రుల నిర్మాణం ఆలస్యం అవుతుండడంపై మంత్రి అసహనం వ్యక్తం చేశారు. కుంటిసాకులతో నిర్మాణాలను ఆలస్యం చేయడంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కాంట్రాక్టర్లతో పని చేయించడం కూడా రాదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

అయితే, సనత్ నగర్ లో ఆస్పత్రిని జూన్ 2వ తేదీన ప్రారంభించాలని తెలంగాణ ప్రభుత్వం టార్గెట్ గా పెట్టుకున్నా.. పనులు ఎందుకు వేగంగా కొనసాగడం లేదని అధికారులను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. ఎప్పటి వరకు 5 సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు నిర్మాణం పూర్తి చేస్తారో టెక్నికల్ గా అంచనా వేసి రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. ఇక, ఆసుపత్రులకు సంబంధించిన నిర్మాణ పనులను ఆర్ అండ్ బీ, వైద్య పరికారాలను వైద్యారోగ్య శాఖ ఎస్టిమేట్ వేసుకోవాలి అని సూచించారు. ప్రతీ వారం ఆసుపత్రుల నిర్మాణ పురోగతిపై సమీక్ష చేయాలని నిర్ణయం తీసుకున్నారు మంత్రి కోమటిరెడ్డి.

# ఇందిరమ్మ రాజ్యం, ప్రజా పాలన ప్రజల కోసమే

- తులారం ప్రాజెక్టు, బయ్యారం చెరువును రైతులకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేస్తాం
- అధికారంలోకి వచ్చాక 57 వేల ప్రభుత్వ ఉద్యోగాలు, 35 వేల నోటిఫికేషన్లు
- యువతకు ఉపాధి కల్పించేందుకు తొమ్మిది వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకం
- ఇల్లందులో 5000 మందికి సెల్ఫ్ ఎంప్లాయిమెంట్
- ఆదిలాబాద్ నుండి భద్రాచలం వరకు ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు ఇచ్చేందుకు కృషి
- ఇందిరా సౌర గిరిజన వికాసం పథకంతో 12,500 కోట్లతో రైతులకు నీటి వసతులు
- రూ.22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- భారతదేశ చరిత్రలోనే ఎక్కడా లేని పథకం తెలంగాణలో అమలు
- 21 వేల కోట్లతో రుణమాఫీ
- 90 లక్షల లబ్ధిదారులకు 13 వేల కోట్లతో సన్న బియ్యం పథకం
- ప్రతి పథకం నిరుపేదల ప్రజల కోసం
- ప్రజల కోసం పనిచేస్తున్న ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పోల్చాలని కుట్ర చేస్తుంది
- మహబూబాబాద్ జిల్లా పర్యటనలో డిప్యూటీ సీఎం భట్టి



**మహబూబాబాద్ మే 14(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా ఏర్పడిన బిఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి సీఎం కేసీఆర్ పీల్చి పిప్పి చేశారని ఆరోపించారు. అప్పుల్లో ఉన్న తెలంగాణ రాష్ట్రానికి సీఎం అయిన రేవంత్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా పాలన ప్రభుత్వాన్ని నడిపిస్తూ ప్రజల కోసం పరితపిస్తున్నాడని పేర్కొన్నారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం లక్ష్మీనరసింహాపురం గ్రామంలో రూ.2.98 కోట్లతో 33/11 కెవి సబ్ స్టేషన్ కు డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క, ఎమ్మెల్యేలు మురళి నాయక్, కనకయ్య, రామచంద్రనాయక్, రాందాస్ నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన సభలో డిప్యూటీ సీఎం బట్టి మాట్లాడుతూ... బయ్యారం మండలంలో రైతులకు ఇబ్బందులకు కలగకూడదని ఉద్దేశంతో స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య పట్టుపట్టి మరి సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరిన నేపథ్యంలో లక్ష్మీనరసింహపురంలో సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్నామన్నారు. ఇక్కడ విద్యుత్తు ఉంటే సరిపోదని, రైతులు రెండు పంటలు పండించుకోవాలంటే నీరు అత్యవసరమని గుర్తించమన్నారు. ఇందుకోసం సమీపంలోని తులారం ప్రాజెక్టు, బయ్యారం చెరువు పనులను యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు.

అధికారంలోకి వచ్చాక 57 వేల ప్రభుత్వ ఉద్యోగాలు, 35 వేల నోటిఫికేషన్లు

రాష్ట్రాన్ని అప్పులు చేసి దివాళ చేయించిన బిఆర్ఎస్ ను ఓడించి కాంగ్రెస్కు పట్టం కట్టిన యువతకు అధికారంలోకి రాగానే 57 వేల ఉద్యోగాలను ఇచ్చామన్నారు. అదేవిధంగా ఉద్యోగ కల్పన కోసం 35 వేల నోటిఫికేషన్లు జారీ చేశామన్నారు. యువతకు ఉపాధి కల్పించేందుకు తొమ్మిది వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకొచ్చామన్నారు. ఒక్క ఇల్లందు నియోజకవర్గంలోనే 5000 మందికి సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్ కల్పించేందుకు శాంక్షన్ లెటర్ ఇచ్చి వారికి ప్రత్యేక ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు.

**ఆదిలాబాద్ నుండి భద్రాచలం వరకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు**

రాష్ట్రంలో ఆదిలాబాద్ జిల్లా నుండి భద్రాచలం వరకు గోదావరి పరివాహక ఏజెన్సీ ప్రాంతాల రైతులకు ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలను జారీ చేస్తామన్నారు. ఇందిరా సౌర గిరిజన వికాసం పథకంతో రూ.12 వేల కోట్లతో బోర్ వెల్స్, సోలార్, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్లను పంపిణీ చేస్తామన్నారు. ఇలాంటి సౌకర్యంతో ప్రతి ఆరు నెలలకు క్రాఫ్ డెవలప్మెంట్ వచ్చేలా కృషి చేస్తామన్నారు. భారతదేశ చరిత్రలోనే ఇలాంటి పథకం ఎక్కడా లేదని, ఒక తెలంగాణలో మాత్రమే అమలు చేయడం సీఎం రేవంత్ రెడ్డి ఘనతేనన్నారు. కస్తూర్బా నగర్ పోడు భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం చేస్తామన్నారు. 200 యూనిట్ల ఉచిత కరెంటు ను 85 నుంచి 90 శాతం ప్రజలకు ఉచితంగా అందిస్తున్నామన్నారు. రైతులకు బోర్ వెల్స్ ఉచిత కరెంటు రూ.12,500 కోట్లతో అమలు చేస్తున్నామన్నారు. రూ.21 వేల కోట్లతో రైతులకు రుణమాఫీ, రూ.18,000 కోట్లతో రైతు భరోసా ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతులకు ఏడాదికి ఒక్కో ఎకరానికి రూ.12000, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద కూలీలకు రూ.12000 లను సైతం అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. రూ.22,500 కోట్లతో మొదటి దఫ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.5లక్షల నుంచి రూ.10 లక్షలకు ప్రభుత్వం పెంచి ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందిస్తుందన్నారు. ఈ పథకం 90 లక్షల మంది కుటుంబాలకు లబ్ధి చేకూరుస్తుందన్నారు. అదేవిధంగా 90 లక్షల మంది లబ్ధిదారులకు రూ. 13 వేల కోట్లతో సన్న బియ్యం పథకాన్ని అందిస్తుంది అన్నారు. కాంగ్రెస్ అమలు చేసే ప్రతి పథకం నిరుపేద ప్రజల కోసమేనని స్పష్టం చేశారు. నిరుపేదల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ కూల్చాలని కుట్ర చేస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో వచ్చిన ఆదాయంతోనే సంక్షేమ పథకాలను నడిపిస్తున్నామన్నారు. నాటి కెసిఆర్ ప్రభుత్వంలో పైసా ఖర్చు చేయకుండా దోచుకునేందుకే పనిచేశారని వెల్లడించారు.

# కాళేశ్వరంలో మే 15వ తేదీ నుంచి 26వ తేదీ వరకు సరస్వతి పుష్కరాలు..

- ఈ నెల 15వ తేదీన సరస్వతి పుష్కరాలను ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి..
- సరస్వతీ మాత విగ్రహం ఆవిష్కరణ, గోదావరి హారతి కార్యక్రమాన్ని చేయనున్న సీఎం..

**హైదరాబాద్ మే 14(ప్రజాక్షేత్రం):**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరంలో మే 15వ తేదీ నుంచి 26వ తేదీ వరకు సరస్వతి పుష్కరాలు జరగనున్నాయి. ఎల్లుండి ఉదయం 5.44 గంటలకు సరస్వతీ పుష్కరాలను శ్రీ గురుమదనానంద సరస్వతి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఘనంగా ప్రారంభించనున్నారు. ఇక, అదే రోజు సాయంత్రం ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా కాళేశ్వరం చేరుకోనున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఈ సందర్భంగా పుష్కర స్నానాలు ఆచరించిన తర్వాత కాళేశ్వరాలయాన్ని దర్శించుకోనున్నారు. ఇక, సరస్వతీ మాత విగ్రహం ఆవిష్కరణ, గోదావరి హారతి కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి 790 ప్రత్యేక ఆర్టీసీ బస్సులు ఈ పుష్కరాలను వెళ్లనున్నాయి. కాగా, పుష్కరాల కోసం పోలీసుల పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు. మూడు షిఫ్టుల్లో సుమారు 3500 మంది పోలీసుల విధులు నిర్వహించనున్నారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.

# పాకిస్తాన్ ను నమ్ముతున్నారు గాని రేవంత్ రెడ్డిని నమ్మడం లేదు

- రైతులు తమ పంట అమ్ముకోవడానికి యుద్ధం చేస్తున్నారు..
- ధాన్యం రాశులను గాలికి వదిలేసి అందాల రాసుల చుట్టూ సీఎం తిరుగుతున్నారు..
- నేను క్రమశిక్షణ గల పార్టీ కార్యకర్తను.. నా లీడర్ కేసీఆర్: మాజీమంత్రి హరీశ్ రావు

**హైదరాబాద్ మే 14(ప్రజాక్షేత్రం):**


బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు మరోసారి సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. అలాగే పార్టీలో తన పాత్ర గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. 'నేను చాలా సార్లు చెప్పాను. కొన్ని వందలసార్లు చెప్పాను. కేసీఆర్ మా పార్టీ అధ్యక్షుడు. ఆయన ఆదేశాలను తూచా తప్పకుండా పాటించే క్రమశిక్షణ కలిగిన కార్యకర్తను నేను. కేటీఆర్‌కు నాయకత్వం అప్పగిస్తే స్వాగతిస్తాను. తప్పకుండా సహకరిస్తాను. ఒక కార్యకర్తగా నేను పార్టీ నిర్ణయాన్ని, కేసీఆర్ నిర్ణయాన్ని ఎప్పుడైనా శిరసావహిస్తా కానీ గీత దాటను. నా 25 ఏళ్ల పార్టీ ప్రస్తానంలో ఇదే కొనసాగించాను. పార్టీ జెండా పుట్టుక నుంచి కేసీఆర్ అడుగుజాడల్లో.. ఆయన సూచనల్లో కార్యకర్తగా పనిచేశా. భవిష్యత్తుల్లోనూ అలానే పనిచేస్తా. మై లీడర్ ఈజ్ కేసీఆర్.. వాట్ ఎవర్ కేసీఆర్ సేస్ హరీశ్‌రావు విల్ ఫాలో ఇట్' అని మాజీమంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు.

మంగళవారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. పార్టీ మార్పు అంశంపై ఈ విధంగా స్పందించారు. అలాగే సోషల్ మీడియాలోనూ ప్రచారంపై.. 'పార్టీ మార్పుపై సోషల్ మీడియాలో వచ్చిన వార్తలను ఆ రోజే ఖండించిన. మా నాయకులకు చెప్పి పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ చేపించిన. దానిని కూడా ట్విట్టర్‌లో పోస్ట్ చేసిన. ఇటువంటి ఫేక్ ప్రచారం నమ్మొద్దని.. తక్షణమే డీజీపీ వారిపై చర్యలు తీసుకోవాలని కోరిన' అని తెలిపారు.

సీఎం రేవంత్‌రెడ్డి అందాల పోటీల్లో బిజీగా ఉన్నారని.. అందాల పోటీల మీద రివ్యూల మీద రివ్యూలు చేస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. వేలాదిమంది పోలీస్‌లను, ప్రభుత్వాధికారులను నియమించి పోటీలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. కానీ.. దేశానికి అన్నం పెట్టే రైతు కష్టం తీర్చడానికి ఈ సీఎంకు సమయం లేకపోవడం చాలా దురదృష్టకరమని అన్నారు. ఈ ప్రభుత్వానికి రైతులపై ఏ పాటి చిత్తశుద్ధి ఉందో అర్థమవుతున్నదని పేర్కొన్నారు. ధాన్యపు రాశులను గాలికి వదిలేసి, అందాల రాశుల చుట్టూ సీఎం, ప్రభుత్వ యంత్రాంగం తిరుగుతున్నదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలలుగా రైతులను అరిగోస పెడుతున్నదని, ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తున్నదని ఆరోపించారు. బోనస్ ఊసే లేదని, యాసంగి పంటకు రూ.512 కోట్లు సన్నాలకు బోనస్ చెల్లించాల్సి ఉందన్నారు. కానీ.. ప్రభుత్వం ఐదు పైసలు కూడా విడుదల చేయలేదన్నారు.

**రైతు సమస్యలపై కార్యాచరణ ప్రకటిస్తాం**

కొనుగోలు కేంద్రాల్లో రైతులు రోజుల తరబడి ఎదురుచూస్తున్నారని, నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఇంకా కేంద్రాల్లోనే ఉన్నదని హరీశ్‌రావు చెప్పారు. ఈ యాసంగికి 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొంటామని చెప్పారని.. కానీ 40 లక్షల మెట్రిక్ టన్నులు కూడా దాటలేదని పేర్కొన్నారు. కొన్న వడ్లకు సైతం రూ.4 వేల కోట్లు బకాయి పడిందని చెప్పారు. 48 గంటల్లో కొన్న ధాన్యానికి రైతుల ఖాతాలో డబ్బులు వేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రగల్భాలు పలికారని, పది రోజులైనా కొన్న పంటకు డబ్బులు దిక్కులేదని ఆరోపించారు. లారీలు లేక కొన్న లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లుల్లోకి పోకుండా మిగిలిపోయిందన్నారు. పెట్టుబడి సహాయం అందించడంలోనూ జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. వానకాలం రైతుబంధు ఎగ్గొట్టారని, యాసంగి రైతుబంధు మూడెకరాలకు మించి వేయలేదని అన్నారు.



పెట్టుబడి సాయం కోసం రూ.18 వేల కోట్లు బడ్జెట్లో పెట్టామని డిప్యూటీ సీఎం భట్టి చెప్పారని, సంవత్సరమంతా మెల్లగా ఇస్తామని అంటున్నారని విమర్శించారు. కోతలు అయిపోయినా యాసంగి పెట్టుబడి సహాయం ఇంకా వేయలేదన్నారు. ఎన్నికల ముందు కేసీఆర్ రూ.10,000 ఇస్తున్నాడు.. తాము 15,000 ఇస్తామని, అది కూడా పంట సీజన్ ప్రారంభం కంటే ముందే ఇస్తామని ప్రకటించారని చెప్పారు. కానీ.. ఇప్పుడేమో ఓడ దాటాక బోడ మల్లన్న అన్న విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీలో సీఎం మాట్లాడుతూ తమ ప్రభుత్వంలో తరుగు తీయమని చెప్పారని.. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలో జెట్టి రాజు అనే రైతు క్వింటాల్‌కు 10 కిలోల తరుగు తీస్తున్నారని ఆత్మహత్య చేసుకున్నారని ఆరోపించారు. తాలు, తరుగు పేరుతో రైతులకు అన్యాయం జరుగుతున్నదని చెప్పారు. తూకం కంటే మిల్లర్లు తక్కువ ధాన్యాన్ని చూపుతూ రైతులకు నష్టం కలిగిస్తున్నారని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు లేకపోవడంతో రోజుల తరబడి ఎండలో వేచిచూడడం వల్ల రైతులు పిట్టల్లా రాలిపోతున్నారని.. మహబూబాబాద్ జిల్లా పోచంపల్లిలో గగులోతు కిషన్ మృతి చెందారని చెప్పారు.

ఇలా మరో నలుగురు రైతులు చనిపోయారన్నారు. ఈ చావులకు రేవంత్ బాధ్యత వహించాలని, ఇవి ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలేనని చెప్పారు. అందాల పోటీల మీద పోలీస్ కమాండ్ కంట్రోల్, జూబ్లీహిల్స్ ప్యాలస్‌లో రివ్యూలు పెడుతున్నారని, సెక్రటేరియట్ మొఖం కూడా సీఎం చూడడం లేదని, రైతు సమస్యలపై ఎందుకు రివ్యూ పెట్టడం లేదని నిలదీశారు. రాష్ట్రంలో రైతు బీమా కట్టే పరిస్థితిలో ప్రభుత్వం లేదన్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్ రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలపై రైతులకు ఏమని సమాధానం చెబుతారని ప్రశ్నించారు. చివరికి పాకిస్తాన్‌ని నమ్మి అప్పు ఇస్తున్నారు కానీ రేవంత్ రెడ్డిని నమ్మి అప్పు ఇవ్వడం లేదని అన్నారు. ప్రభుత్వాన్ని నడపడం అంటే ప్రతిపక్షాలపై దుమ్మెత్తిపోసినంత సులువు కాదని, ఇప్పటికైనా ముఖ్యమంత్రి పాలనపై దృష్టి సారించి, రైతుల కష్టాలను తీర్చాలని డిమాండ్ చేశారు. లేదంటే రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తుందని హెచ్చరించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై వరుస పోరాటాలకు సిద్ధం కావాలి..

- తెలంగాణను పీడిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధం కావాలి..
- హామీలు అమలు చేయకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ ద్రోహాన్ని ప్రజలకు తెలపాలి..
- కాంగ్రెస్ అరాచకాలను ఒక్క బీఆర్ఎస్ పార్టీ ఎదుర్కుంటుంది: కేటీఆర్




**హైదరాబాద్ మే 14(ప్రజాక్షేత్రం):**

ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో నిర్వహించిన కీలక సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని పీడిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై వరుస పోరాటాలకు సిద్ధం కావాలి అని పిలుపునిచ్చారు. హామీలు అమలు చేయకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ ద్రోహాన్ని ప్రజలకు వివరించండి అన్నారు. వాగు దాటే దాక ఓడ మల్లన్న.. వాగు దాటినంక బోడి మల్లన్న అన్నట్టు రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలన ఉందన్నారు. వరంగల్ సభతో కాంగ్రెస్ అంతానికి ఆరంభం మొదలైంది.. కాంగ్రెస్ అరాచకాలను ఒక్క బీఆర్ఎస్ పార్టీ మాత్రమే ఎదుదుర్కొంటుందని కేటీఆర్ తెలిపారు.

అయితే, రైతుల ఆత్మహత్యలు, వారి సమస్యల పరిష్కారంపై రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ విస్తృతంగా పోరాటాలు చేసేందుకు సిద్ధమవుతుందని కేటీఆర్ పేర్కొన్నారు. మోసానికి మారుపేరైన కాంగ్రెస్ నైజాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడతామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలును ఎలా విస్మరించిందో ప్రజలకు వివరిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో నెలకున్న సమస్యలను ప్రజలకు తెలిసేలా బీఆర్ఎస్ ముందుకు సాగుతుందని కేటీఆర్ వెల్లడించారు.

# చార్మినార్ వద్ద తలుక్కు మన్న తారలు

- రెడ్ కార్పెట్ తో అధికారుల స్వాగతం
- సంప్రదాయ అరబ్బీ మర్ఫా సంగీతం
- చార్మినార్ ప్రాంతాలను సెల్ ఫోన్ లో బంధించిన మిస్ వరల్డ్ పోటీదారులు
- అనంతరం చౌముల్లా ప్యాలెస్ లో విందు
- హాజరైన సీఎం, సీఎం కుటుంబ సభ్యులు
- మంత్రులు పొన్నం, జూపల్లి, హీరో నాగార్జున



**హైదరాబాద్ మే 14(ప్రజాక్షేత్రం):**

చార్మినార్ వద్ద మిస్ వరల్డ్ పోటీదారులు మంగళవారం తళుక్కుమన్నారు. చార్మినార్ అందాలకు 109 దేశాల మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ ఫిదా అయ్యారు. అద్భుతమైన మధురానుభూతులను మిగిల్చింది. ఐదు శతాబ్దాలుగా హైదరాబాద్ మధ్యన ఠీవిగా నిలబడి ఉన్న ఈ సొగసైన కట్టడంను చూసి మంత్రముగ్ధులయ్యారు. సందర్శన కోసం చార్మినార్ వద్దకు పర్యాటక బస్సులతో చేరుకున్న మిస్ వరల్డ్ కంటెస్టెంట్ లకు అధికారులు రెడ్ కార్పెట్ స్వాగతం పలికారు. స్థానిక కళాకారులు వారికి సాంప్రదాయిక అరబ్బీ మార్ఫా వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. మార్ఫా శబ్దాలతో మమేకం చేస్తున్నట్లుగా కొందరు కంటెస్టెంట్స్ ప్రత్యేక స్టెప్పులతో నృత్యం చేసి, స్థానిక సంస్కృతికి అనుకూలంగా తాము అనునయించారు. ఈ అందాల రాయబారులతో చార్మినార్ పరిసరాలు ఒక సరికొత్త శోభను పొందాయి. ప్రత్యేకంగా చార్మినార్ వద్ద ఫోటోషూట్ కు హాజరైన సుందరాంగులు, ఈ చారిత్రాత్మిక వేదిక నుంచి ప్రజలకు అభివాదం చేస్తూ, తమ ఆనందం, సంతోషాన్ని వ్యక్తం చేశారు. చార్మినార్ అందాలను ఈ అందగత్తెలు తమ చరవాణులలో ఫొటోలను తీసుకున్నారు.

అనంతరం చార్మినార్ ముందు హెరిటేజ్ వాక్ నిర్వహించారు. సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి తెలిపారు. సందర్శనలో భాగంగా, చార్మినార్ సమీపంలోని ప్రసిద్ధ చుడీ బజార్ (లాడ్ బజార్) లో కంటెస్టెంట్స్ గాజులు, ముత్యాల హారాలు మరియు ఇతర అలంకరణ వస్తువుల షాపింగ్ చేసి, స్థానిక హస్తకళల పట్ల ఆసక్తిని ప్రదర్శించారు. కొందరు కంటెస్టెంట్స్ గాజుల తయారీ ప్రక్రియను స్వయంగా పరిశీలించి, నిపుణులైన కారిగర్లు (కళాకారులు), శిల్పులకు ప్రశంసలు తెలిపారు. వారి శ్రమ , నైపుణ్యం ప్రపంచ స్టేజిపై కూడా గుర్తించదగినదని భావించారు. దీంతో, హైదరాబాద్ యొక్క సాంస్కృతిక వారసత్వం, సౌందర్యం ప్రపంచానికి తెలియజేసినట్లయ్యింది. మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ సందర్శన కేవలం పోటీలలో భాగంగానే కాకుండా, ప్రపంచ శాంతి ,సాంస్కృతిక సామరస్యానికి సాక్ష్యంగా నిలిచింది.

# హరీష్ రావు అబద్దాలు మానుకో..

- యాసంగిలో ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం రికార్డు
- ఇప్పటి వరకు కొనుగోళ్లు 65 శాతం పూర్తి
- ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యం విలువ 9,999.36కోట్లు
- ఇప్పటి వరకు ప్రభుత్వం చెల్లించింది 6,671 కోట్లు
- యాసంగి లోనూ సన్నాలకు 500 బోనస్
- చెల్లించాల్సిన బోనస్ మొత్తం రూ.767 కోట్లు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్ మే 14(ప్రజాక్షేత్రం):**

ధాన్యం కొనుగోలు అంశంలో అబద్దాలు మానుకోవాలని మాజీ మంత్రి హరీష్ రావుకు మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి హితవు పలికారు. ప్రతి రోజు అబద్దాలను ప్రచారం చేస్తూ అవే నిజాలుగా ప్రజలను భ్రమింపచేసే ప్రయత్నం మానుకోవాలని ఉద్బోధించారు. ఎక్స్ వేదికగా మంగళవారం హరీష్ రావుపై ఫైర్ అయ్యారు. ఉన్నది లేనట్లు లేనిది ఉన్నట్టు అసత్య ప్రచారం చేస్తూ ప్రజలను ధాన్యం కొనుగోలు విషయంలో హరీష్ రావు తప్పు దోవ పట్టిస్తున్నారని విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాళేశ్వరం నిరుపయోగంగా మారిన ఖరీఫ్, రబి సీజన్లను కలిపి ధాన్యం దిగుబడి 281లక్షల మెట్రిక్ టన్నులన్నారు. యాసంగిలో ఇప్పటికే 65 శాతం మేర ధాన్యం కొనుగోళ్లు పూర్తి అయ్యాయని కిందటేడాది కంటే 44 శాతం అధికమన్నారు. గడిచిన రెండేళ్ల యాసంగి సీజన్ తో పోల్చి చూస్తే 120 శాతం అధికంగా కొనుగోళ్లు జరిగాయని వివరించారు. యాసంగి సీజన్ లోనూ ధాన్యం దిగుబడిలో తెలంగాణ రికార్డు సాధించిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఖరీఫ్ సీజన్ లో 66.7 లక్షల ఎకరాలు సాగు చేస్తే 153.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అయ్యిందని, ప్రస్తుత యాసంగి సీజన్ లో 55 లక్షల ఎకరాల్లో సాగుచేస్తే 127 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా వేస్తున్నామన్నారు. అంటే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం వ్యవదిలోనే ఖరీఫ్, రబీ సీజన్ లు కలిపి దిగుబడి అయ్యో మొత్తం కలిపి 280 లక్షల మెట్రిక్ టన్నులన్నారు. 202324 యాసంగి తో పోల్చితే ఈ యాసంగిలో ప్రభుత్వం ఈ రోజు సాయంత్రం వరకు కొనుగోలు చేసింది 23.48 లక్షల మెట్రిక్ టన్నులు అధికంగా ఉన్నాయన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు 8,245 అని, గతేడాది కంటే అదనంగా 1,067 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామన్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 6.58 లక్షల మంది రైతుల నుండి ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేసిందన్నారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన 43.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యంలో 27. 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాం దొడ్డు రకాలని,15.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాం సన్నాలు ఉన్నట్లు తెలిపారు.ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యం మొత్తం విలువ 9,999.36 కోట్లు అని ఇప్పటి వరకు ప్రభుత్వం రైతులకు చెల్లించిన మొత్తం 6,671 కోట్లు అని ఆయన తెలిపారు.ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాలలో నగదును జమ చేస్తున్నామన్నారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన సన్నాలకు అందించాల్సిన బోనస్ మొత్తం 767 కోట్లు అని వెల్లడించారు. హరీష్ రావు చేసిన ప్రకటన ప్రజలను తప్పు దోవ పట్టించే విదంగా ఉందని మండిపడ్డారు.

# మన సత్తా చూపించాం

- పాక్‌ను నిద్రపోనివ్వలేదు
- న్యూక్లియర్ బ్లాక్ మెయిల్‌కు భయపడం
- భారత్ వైపు కన్నెత్తి చూస్తే వినాశనమే
- త్రివిధ దళాలకు నా సెల్యూట్
- ఆదంపూర్ బేస్ క్యాంపులో ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ మే 14(ప్రజాక్షేత్రం):**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పంజాబ్‌లోని ఆదంపూర్ ఎయిర్ బేస్‌ను సందర్శించారు. ఆపరేషన్ సింధూర్, కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో ప్రధాని ఈ పర్యటన చేపట్టారు. యుద్ధం ముఖ్య భూమిక పోషించిన ఆదంపూర్‌లో పర్యటించి సైనికుల్లో మరింత ఆత్మస్థైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా సైనికులను ఉద్దేశించి మాట్లాడిన ప్రధాని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పాక్‌తో యుద్ధం నేపథ్యంలో భారత్ మాతాకీ జై నినాదం శత్రువుల చెవుల్లో మార్మోగిందని అన్నారు. ఉగ్రవాదాన్ని అంతం చేయాలని మన సైన్యం శపథం చేసిందని పేర్కొన్నారు. సైన్యం చూపిన శక్తి సామర్థ్యాలను ఎంత పొగిడినా తక్కువేనని ప్రధాని ప్రశంసించారు. అణు బాంబులతో పాక్ నేతలు బెదిరించడం పైనా మోదీ స్పందించారు. ఆ దేశం అణు బ్లాక్ మెయిల్‌ను అపహాస్యం చేసిందని మండిపడ్డారు. ఆపరేషన్ సింధూర్‌లో భారత శక్తి సామర్థ్యాలు చూసి తన జీవితం ధన్యమైందని అన్నారు. ఆపరేషన్ సింధూర్ నినాదం ప్రపంచమంతా మార్మోగిపోయిందని చెప్పారు. మన అక్కా చెల్లెళ్ల నుదుటి సింధూరం తుడిచినవాని నట్టింట్లోకి వెళ్లి నాశనం చేశామని ప్రధాని మోదీ ఉగ్వేగ ప్రకటన చేశారు. మన సైన్యం ఉగ్రవాదుల స్థావరాలను మట్టిలో కలిపేసిందన్న ప్రధాని, ఈ దాడిలో 100 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారని స్పష్టం చేశారు. మన దేశంలోని సామాన్యుల జోలికి వచ్చిన వారికి వినాశనమే మిగులుతుందని హెచ్చరించారు.



## ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూ.600 ఇవ్వాలి

**కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి**

**వలిగొండ,మే 13(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండల పరిధిలోని నాగారం గ్రామంలో ఉపాధి హామీ పనుల వద్ద కూలీల సమావేశంలో సిర్పంగి స్వామి పాల్గొన్నారు.జాతీయ గ్రామీణ అభివృద్ధి హామీ పథకములో పనిచేస్తున్న కూలీలకు కొలతలు లేకుండా రోజుకు 600 రూపాయలు కూలిని చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు.మంగళవారం రోజున కూలీల సమావేశంలో మాట్లాడుతూ రోజుకూలి 600 రూపాయలు ఇస్తూ అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఉపాధి పథకాన్ని కేరళ విధానాన్ని తెలంగాణలో అమలు చేయాలన్నారు.కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి నిధులకు కేటాయించకుండా పథకాన్ని నిర్వర్యం చేసే ప్రయత్నం చేస్తుందని అన్నారు. కూలీలు అందరూ ఈ పథకం రక్షణ కోసం ఈ నెల 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనాలి అన్నారు.కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, ఇతర పార్టీలు స్వచ్ఛంద సంస్థలు పాల్గొంటారని అన్నారు,సమ్మెను కార్మికులందరూ విజయవంతం చేయాలి.ఈ సమావేశంలో మండల సహాయ కార్యదర్శి గొల్ల శివ కార్మిక సంఘం నాయకులు ఏర్పుల పాండు, శంకరయ్య,పర్వతమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## మతోన్మాద దోపిడి పాలకులకు వామపక్ష సామాజిక ఐక్యతే ఏకైక మార్గం

- ఓంకార్ పీడిత ప్రజల మహాశక్తి
- ఎం సి పి ఐ యు జాతీయ ప్రధాన కార్యదర్శి మద్ది కాయల అశోక్ ఓంకార్
- ఓంకార్ శత జయంతి వార్షికోత్సవ ప్రారంభ సభలో పాల్గొన్న వామపక్ష సామాజిక రాష్ట్ర నేతలు

**నర్సంపేట,మే13(ప్రజాక్షేత్రం):** దేశంలో పెరిగిపోతున్న ఆర్థిక అసమానతలకు మతోన్మాద దోపిడీ వ్యవస్థకు ప్రత్యామ్నాయం వామపక్ష సామాజిక శక్తుల ఐక్య ఉద్యమాలు అని ఎం సి పి ఐ యు జాతీయ ప్రధాన కార్యదర్శి మద్ది కాయల అశోక్ ఓంకార్ అన్నారు. కమ్యూనిస్టుల ఐక్యతకు అమరజీవి మద్ది కాయల ఓంకార్ కలలు కన్నాడని అది నిజం చేయడం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. మంగళవారం రోజు వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అసెంబ్లీ టైగర్ ఎం సి పి ఐ యు వ్యవస్థాపకులు అమరజీవి మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ ప్రారంభ సభ కామ్రేడ్ గోనె కుమారస్వామి అధ్యక్షతన జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అశోక్ ఓంకార్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు ప్రజాకవి జయరాజు సినీ డైరెక్టర్ బాబ్జి సిపిఐ ఎంఎల్ యు డెమోక్రసీ అధికార ప్రతినిధి చలపతిరావు బిఎల్ఎఫ్ రాష్ట్ర చైర్మన్ నల్ల సూర్యప్రకాష్ మురహరి తదితరులు మాట్లాడుతూ అమరజీవి ఓంకార్ త్యాగాలు ఆదర్శాలు ప్రతి కమ్యూనిస్టు ఉనికిబుచ్చుకొని ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆ దిశలో బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రజా సమస్యల పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందని అందరికీ చెందాల్సిన సంపదను పెట్టుబడిదారులకు కట్ట పెడుతున్నారని ప్రజా ఉద్యమాలనుంచి వేస్తున్నారని భద్రత వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి మతం అంట కడుతున్నారని ప్రజలకు కనీస అవసరాలు సమకూర్చడంలో కనీస చిత్తశుద్ధి ప్రదర్శించని పాలకులు పోరాడే వారిపై మాత్రం అణిచివేత చర్యలకు పాల్పడుతున్నారని ఇలాంటి పరిస్థితుల్లో ఓంకార్ స్ఫూర్తితో ఎంతటి త్యాగానికైనా సిద్ధపడి పోరాటాలను నిలబెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పోలి బ్యూరో సభ్యులు కాటం నాగభూషణం వల్లెపు పేందర్ రెడ్డి రాష్ట్ర నాయకులు వనం సుధాకర్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ యువ రచయిత యోజన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్ రెడ్డి అంశారెడ్డి మస్తుల మట్టయ్య వరికుప్పల వెంకన్న మంద రవి కుంభం సుకన్య తుకారాం నాయక్ లింగంపల్లి శ్రీనివాసరెడ్డి వర్ధం వెంకటరెడ్డి సోమిడ్డి శ్రీనివాస్ తదితరులతోపాటు ఐక్య ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న బృందం ఇతర కళాకారులు ఆటపాట అలరించాయి.



## శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారికి విశేష పూజలు

**ఆలయ ప్రాంగణంలో నిరంతరాయంగా చలివేంద్రం**



**విశాఖపట్నం,మధురవాడ,మే 13(ప్రజాక్షేత్రం):** చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో క్షేత్ర పాలకునిగా ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో వైశాఖ మాసం శుక్ల పక్షం పాఢ్యమి మంగళవారం సందర్భంగా స్వామివారికి నిత్య పూజలతో ప్రారంభమై పంచామృత సుగంధ ద్రవ్యాలతో అభిషేకం, పూల మాలలు తులసి మాలలు, వడ మాలలు తదితర పూజా సామాగ్రితో అలంకరణ అనంతరం సింధూర అర్చన, నాగవల్లి ధళార్చన నీరాజన మంత్ర పుష్పం మొదలగు పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు పట్నాల హరిప్రసాద్ శర్మ, హరి స్వామి తదితరులు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. చంద్రంపాలెం జాతర గట్టు శ్రీదుర్గాలమ్మ అమ్మవారి ఆలయం ఆవరణలో భక్తులు, దాతలు సహాయ సహకారాలతో చలివేంద్రం కొద్ది నెలలుగా నిరంతరాయంగా కొన సాగుతుంది. ఇందులో భాగంగా మంగళవారం కొమ్మాది టీచర్స్ లేఅవుట్ కి చెందిన కె.అభిరామ్,దుర్గా భవానిల ప్రథమ పుత్రిక శ్రీవిద్య జన్మదినాన్ని పురస్కరించుకొని చలివేంద్రానికి సహాయ సహకారాలు అందించారు. దాతలు తో కలిపి ఆలయ ధర్మకర్త పిల్లా చంద్రశేఖర్ కమిటీ అధ్యక్షులు పిల్లా సూరిబాబు,సెక్రటరీ నాగోతి తాతారావు, కోశాధికారి పిల్లా శ్రీనివాసరావు,సభ్యులు గూడేల రాజు,పిల్లా పోతరాజు, దుక్క అప్పారావు, పొట్నూరి వాసు,పోతిన రాంబాబు, పి.గుప్తా తదితరులు భక్తులకు, పాదచారులకు వాహనాల మీద ప్రయాణాలు సాగిస్తున్న వాహన దారులకు మజ్జిగ పంపిణీ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు.

# జర్నలిస్టుల సంక్షేమమే ఫెడరేషన్ లక్ష్యం

- కూటమి ప్రభుత్వానికి దశల వారీగా వినతులు
- అర్హులైన వారికి ఇళ్లస్థలాలు కేటాయించాల్సిందే
- జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల

**అక్కయ్య పాలెం,మే 13(ప్రజాక్షేత్రం):** రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఏపి బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్,ఏపి స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ లు పనిచేస్తున్నాయని జాతీయ జర్నలిస్టుల సంఘం (ఎన్ ఏ జె) కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు పేర్కొన్నారు.జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం తమ వంతు పని చేస్తాయన్నారు. మంగళవారం అక్కయ్య పాలెం జంక్షన్ ప్రాంగణంలో ఉన్న ఒక ప్రైవేట్ హోటల్ లో నిర్వహించిన సంఘం కార్య వర్గ సమావేశంకు గంట్ల శ్రీనుబాబు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు,ఇళ్లు,అక్రిడేషన్లు సదుపాయం కల్పించాలని అలాగే ప్రమాధ భీమా పథకాన్ని తిరిగి పునరుద్దరించాలని కూటమి నాయకులకు దశల వారీగా తమ రాష్ట్ర, జాతీయ యూనియన్ లు వినతిపత్రాలు అందజేశాయన్నారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి నారాలోకేష్ లకు ఆయా అంశాలకు సంబంధించి తాను కూడా ఇటీవల పలు సందర్భాల్లో వినతిపత్రాలు అందజేయడం జరిగిందన్నారు. ఆయా సమస్యలను కూటమి ప్రభుత్వం త్వరలో పరిష్కరిస్తుందని ఎదురు చూస్తున్నామన్నారు.జర్నలిస్ట్ లు సమస్యలు పరిష్కారం కోసం ఈ నెల 29 న విశాఖ వేదిక గా ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరుగుతుంది అన్నారు.అందులో పలు తీర్మానాలు చేసి మరోసారి కూటమి ద్రుష్టికి తీసుకువెళ తామన్నారు.విశాఖ జిల్లా అధ్యక్షులు పి.నారాయణ్ మాట్లాడుతూ జర్నలిస్టుల కోసం నియమించిన అన్ని కమిటీల్లోనూ ప్రభుత్వం పాత్రికేయులకు ప్రాతినిధ్యం కల్పించాలన్నారు.అలాగే ఉమ్మడి విశాఖలో ఈ ఏడాది తమ యూనియన్ లలో సుమారు 800 మంది జర్నలిస్ట్ లు సభ్యులుగా చేరినట్లు చెప్పారు. నిరంతరం జర్నలిస్టుల సంక్షేమానికి తమ వంతు పాటుపడుతున్నామన్నారు

**అవార్డు గ్రహీతలకు సత్కారం**

ఇటీవలే దేశోద్ధారక, స్వాతంత్ర సమర యోధుడు,మహాత్మ గాంధీ మన్న నలు పొందిన కాశీనాధుడు నాగేశ్వరరావు పంతులు పేరిట విశ్వ దాత అవార్డు స్వీకరించిన జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీను బాబును,మాజీ రాష్ట్రపతి



జానీ జైల్ సింగ్ పురస్కారం లు పొందిన కె విశర్మ, మధురవాడ కు చెందిన ఆనంద్ లను కార్యవర్గ సభ్యులు ఘనంగా సత్కరించారు

ఈ సమావేశంకు ఫెడరేషన్ కార్యదర్శి జి.శ్రీనివాస్,డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఏ. సాంబశివరావు ఆర్గనైజింగ్ సెక్రటరీలు ధవలేశ్వరపు రవికుమార్, పితాని సూర్యప్రసాద్, ఉపాధ్యక్షులు శివప్రసాద్,ఎన్ రామకృష్ణ కృష్ణమూర్తి నాయుడు,సంయుక్త కార్యదర్శులు గొడబ రాంబాబు, రవిశంకర్, రాజశేఖర్,నగేష్ బాబు మరియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రంగధామం,మధురవాడ యూనిట్ ప్రతినిధి ఆనంద్ ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలస్టుల అసోసియేషన్ విశాఖ జిల్లా అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు,ప్రధాన కార్యదర్శి కింతాడ మదన్, అసోసియేషన్ ప్రతినిధులు మళ్ల త్రినాధ్,నెలరాజు స్మాల్ అండ్ మీడియం పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వీ ఎస్ జగన్మోహన్,కార్యదర్శి శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు పూతి వెంకట రెడ్డి,కోశాధికారి కేవీ శర్మ,సంయుక్త కార్యదర్శులు బీ ప్రసాద్,రాజశేఖర్, కార్యనిర్వాహక సభ్యుడు జగన్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన విజయభారతి

**నిజామాబాద్,మే 13(ప్రజాక్షేత్రం):**

ఆలూర్ మండల కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ విజయభారతి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా సుమారు 7 లక్షల రూపాయలు చెక్కులను 40 మందికి పంపిణీ చేయడం జరిగిందన్నారు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను తొందరగా వచ్చేలా చేసిన ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఆలూర్ బిజెపి మండల అధ్యక్షులు సుర శ్రీకాంత్,మల్లయ్య, గిరీష్,డా. అరుణ్,హరీష్,సురేష్,నితిన్,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## అన్నప్పనేని వారి గూడెంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రోషన్ కుమార్.

**ఏలూరు జిల్లా మే 13 (ప్రజాక్షేత్రం):**

లింగపాలెం మండలం, అన్నపనేనివారి గూడెం పంచాయతీ లో గౌరవ చింతలపూడి శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి దొడ్డిగర్ల సురేష్,దొడ్డిగర్ల రవి,త్రివేణి లకు చెక్కులు అందజేయడం జరిగింది. చెక్కులు తీస్కున్నవారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో లింగపాలెం మండల పార్టీ ప్రెసిడెంట్ గరిమెళ్ళ చలపతి,ఓబిల్లినేని సూరిబాబు బాబు,ఓబిల్లినేని వెంకన్న బాబు, మాజీ ఎంపీటీసీ తొమ్మాంద్రు మల్లయ్య,మాజీ ఎంపీటీసీ కర్లపూడి రామారావు తదితరులు పాల్గొన్నారు.




## లింగపాలెం శాఖ గ్రంధాలయంలో నందు ఉచిత వేసవి విజ్ఞాన శిబిరం

**ఏలూరు జిల్లా,మే 13 (ప్రజాక్షేత్రం )**

లింగపాలెం శాఖ గ్రంధాలయం నందు ఉచిత వేసవి విజ్ఞాన శిబిరంలో మంగళవారం చైతన్య స్కూల్ ఎంపియుపి స్కూల్ మరియు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులచే ఇంగ్లీషులో పోయెమ్స్ పొడుపు కథలు క్విజ్ కామిటేషన్స్ జరిగాయి.ఈ కార్యక్రమం గ్రంథపాలకుడు ఎస్ ఏ లతీఫ్ మరియు గ్రంథాలయ సిబ్బంది వారిచే నిర్వహించడం జరిగింది. కార్యక్రమం అనంతరం విద్యార్థిని విద్యార్థులకు స్నాక్స్ పంచి పెట్టడం జరిగినది.



## రూ.25 లక్షలతో దెందులూరు మండలంసానిగూడెం లో కొత్తచెరువు పనులను పరిశీలించిన ఏలూరు జిల్లా కలెక్టర్ వెంట్రి సెల్వి

**ఏలూరు జిల్లా,మే 13 (ప్రజాక్షేత్రం):** జాబ్ కార్డులు పొందిన ప్రతి ఒక్కరికి పనులు కల్పించాలి వేసవి దృష్ట్యా పని ప్రదేశంలో ఉపాధిహామీ పనులు ద్వారా గ్రామాలు కళ కళలాడాలి. రూ.25 లక్షలతో సానిగూడెంలో చేపట్టిన క్రొత్త చెరువు త్రవ్వకం పనులను జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్విజాబ్ పరిశీలించారు. కార్డులు పొందిన ప్రతీ ఒక్కరికీ పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి అధికారులను ఆదేశించారు.దెందులూరు మండలం సానిగూడెం గ్రామంలో రూ 25 లక్షల వ్యయంతో సాగునీటి అవసరాలకు ఉపయోగపడే 68 ఏకరాలు క్రొత్త చెరువు నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. పనిచేసే ప్రదేశంలో కూలీలకు త్రాగునీరు,మజ్జిగ వంటివి అందించాలని,ఎండ దెబ్బ తగలకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ఉదయం 6 గంటల నుండే పనులు ప్రారంభించి 10 లోపున పూర్తి అయ్యేలా చూడాలన్నారు. ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామాలు అభివృద్ధి బాట పట్టాలని,గ్రామాలలో రోడ్లు,డ్రైనేజి వంటి మౌలిక సదుపాయాలు కల్పనకు ఉపాధి హామీ పథకం ఎంతగానో తోడ్పడుతుందని, అంతేకాక ప్రజల వలసలను నివారించవచ్చన్నారు.130 మంది ఉపాధి హామీ శ్రామికులతో చేపట్టిన పనులలో మంగళవారం ఎంత మంది పనికి వచ్చారని మస్తరు షీటును పరిశీలించి నాలుగు మంది ఎందుకు ఆబ్సెంటు అయ్యారని జిల్లా కలెక్టరు అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం సాయంత్రం పనులు చేపట్టాలన్నారు.పామాయిల్ కోతపనికి వెళ్ళారని బదులిచ్చారు.అక్కడ రోజుకి ఎంత కూలి వస్తుందని జిల్లా కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. అక్కడ రూ 500 ఇస్తారని బదులిచ్చారు. అక్కడ రోజంతా పనిచేస్తే 500 రూపాయలు మాత్రమే ఇస్తారని,ఇక్కడ కేవలం నాలుగు గంటలు పని చేస్తే రూ 290 రూపాయలు ఇస్తున్నామని,మరో 10 నిమిషాలు పని సమయం పెంచితే 307 రూపాయలు చొప్పున అందజేస్తామని జిల్లా కలెక్టరు స్పష్టం చేయగా ఉపాధి హామీ శ్రామికులు హర్షం వ్యక్తం చేశారు. పనులకు ఇబ్బంది ఏమైనా ఉన్నాయా,సమస్యలు ఉంటే తెలియజేయాలని,పనికి హాజరు కానివారికి మస్తరు వేసి డబ్బులు జమ చేస్తున్నారా,డబ్బులు సకాలంలో జమ అవుతున్నాయా,ఉపాధి హామీ పనులు లేనప్పుడు వ్యవసాయ పనులకు వెళ్తారా అనేక ప్రశ్నలు వేసి జిల్లా కలెక్టరు సమాధానాలను తెలుసుకున్నారు.అందరికి చల్లని త్రాగునీరు అందిస్తున్నారా అడగగా నాలుగు టిన్నులు సిద్ధంగా ఉన్నాయని చెప్పగా ఇవి సరిపోతాయా అని అడగగా సరిపోతాయని అవసరమైతే మరల తెప్పిస్తున్నారని చెప్పడంతో జిల్లా కలెక్టరు సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రధమ చికిత్స కిట్ ను పరిశీలించి వాటిలో ఏ మందులు ఉన్నాయో జిల్లా కలెక్టరు స్వయంగా పరిశీలించారు.వేసవి దృష్ట్యా భోజనం,అల్పాహారం తినుటకు చలువ రాతి పందిర్లను జిల్లా కలెక్టరు పరిశీలించారు. వడ దెబ్బ తగిలితే ఏలా గుర్తుస్తారని, ఏటువంటి జాగ్రత్తలు తీసుకోవాలని అడిగి తెలుసుకుని ఉపాధి హామీ శ్రామికులకు పూర్తిస్థాయిలో జిల్లా కలెక్టరు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ వేసవికాలం గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులు వేగవంతంగా చేసుకునుటకు మంచి అవకాశం ఉన్నందున కావలసిన పనులు పూర్తి చేసుకోవాలని అన్నారు. పనులు నాణ్యతా ప్రమాణాలు తప్పక పాటించాలని, రైతులకు,గ్రామ ప్రజలకు ఉపయోగ పడేలా అభివృద్ధి కార్యక్రమాలు ఉండాలని సూచించారు. జాబ్ కార్డు పొందిన వారికి ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పని కల్పించాలని,అలాగే నిర్ణీత సమయంలోగా వారి వారి ఖాతాలకు డబ్బులు జమచేసి, వారికి తెలియజేయాలని డ్వామా అధికారులకు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆదేశించారు.ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, డ్వామా పిడి కె.వి. సుబ్బారావు,తహాశీల్దారు బి.సుమతి,యంపిడివో కె.శ్రీదేవి,ఏపివో పి.ఫాతిమా, గ్రామ సర్పంచి సన్నిపల్లి రామకృష్ణ,పంచాయతీ కార్యదర్శి యన్.రవికిషోర్, మాజీ గ్రామ సర్పంచి యలమర్తి శ్రీనుబాబు,గ్రామ సచివాలయం,జాతీయ ఉపాధి హామీ టెక్నికల్ం సిబ్బంది,ఆశా వర్కర్లు ,గ్రామ నాయకులు, ఉపాధిహామీ శ్రామికులు, తదితరులు పాల్గొన్నారు.



## విశాఖలో సందడి చేసిన సింగిల్ చిత్రం యూనిట్..

**విశాఖపట్నం,మే 13(ప్రజాక్షేత్రం):**యంగ్ హీరో శ్రీ విష్ణు తాజాగా నటించిన సినిమా సింగిల్. కార్తీక్ రాజు దర్శకత్వంలో గీతా ఆర్ట్స్ నుంచి వచ్చిన ఈ సినిమా ఈ నెల 9 న రిలీజ్ అయింది.ఈ సందర్భంగా చిత్ర యూనిట్ మంగళవారం ఓ హోటల్లో సందడి చేసింది.ఈ సందర్భంగా వారు మీడియాను ఉద్దేశించి మాట్లాడారు.ముందుగా చిత్ర హీరో శ్రీ విష్ణు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కుటుంబ పరంగా సమేతంగా చూడదగ్గ చిత్రమని అదే విధంగా ఈ చిత్రంలో సన్నివేశాలు ప్రతి ఒక్కరికి నచ్చుతాయని అన్నారు అదేవిధంగా ఈ చిత్రానికి దర్శకుడుగా కార్తీక్ రాజు, నిర్మాతలుగా విద్యా కొప్పినీడి,భాను ప్రతాప్, రియాజ్ చౌదరి వహించారన్నారు.ఈ చిత్రం కథ సింపుల్ గా ఉన్నా..మంచి స్క్రీన్ ప్లే,అద్భుతమైన డైలాగ్స్ కుదరడంతో సింగిల్ మూవీ థియేటర్ లో నవ్వులు పూయించిందని అన్నారు.ఈ చిత్రంలోని కేతిక శర్మ, ఇవానా, రాజేంద్రప్రసాద్,వెన్నెల కిషోర్, విటివి గణేష్,ప్రభాస్ శ్రీను, సత్య,కల్పలత తదితరులు వారికి ఇచ్చిన పాత్రలకు న్యాయం చేశారని అన్నారు. అనంతరము నటుడు వెన్నెల కిషోర్ మాట్లాడుతూఈ సినిమాలో ప్రధాన పాత్రలో కనిపించిన శ్రీవిష్ణు తన నటనతో సినిమాకే ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు.కామెడీ సన్నివేశాల్లో శ్రీవిష్ణు చాలా బాగా నటించాడు.దర్శకుడు కార్తీక్ రాజు ఈ సినిమాలో చాలా క్యారెక్టర్స్ చాలా ప్లాట్ పాయింట్స్ పెట్టి మంచి ఫన్ రాబట్టరన్నారు. ముఖ్యంగా సెకండ్ హాఫ్ లో వచ్చే లవ్ సన్నివేశాల్లో మంచి కామెడీని పండించారన్నారు.హీరోయిన్స్ గా నటించిన కేతిక,ఇవానా నటన ఆకట్టుకుంది. ఇవానా తన గ్లామర్ తో పాటు తన నటనతోనూ మెప్పించింది. చివర్లో రాజేంద్ర ప్రసాద్ క్యారెక్టర్ బాగుంది.హీరోయిన్స్ కేతిక శర్మ మరియు ఇవానా మాట్లాడుతూ విశాఖ అంటే మాకు ఎంత అభిమానం ఉందని ఈ సినిమాలో తొలితుగా నటించిన మాకు ఎంతో ఆనందదాయకంగా ఉందని అన్నారు. అదేవిధంగా ప్రధాన పాత్రలో నటించిన వెన్నెల కిషోర్ కూడా అద్భుతమైన నటనతో చాలా బాగా నటించారు.ప్రధానంగా శ్రీ విష్ణు,మేము ఇరువురం, వెన్నెల కిషోర్ మధ్య వచ్చిన సీన్స్ చాలా ఎంటర్ టైన్ గా ఉన్నాయి.ఇక ఎప్పటిలాగే కీలక పాత్రల్లో కనిపించిన విటివి గణేష్,ప్రభాస్ శ్రీను, సత్య తమ కామెడీ టైమింగ్ తో బాగా నవ్వించారు.ఈ పాత్రలను కూడా కథలో భాగం చేస్తూ దర్శకుడు బాగా రాసుకున్నాడు. ఇక మిగిలిన నటీనటులు కూడా తమ పాత్ర పరిధి మేరకు బాగా చేశారు.సింగిల్' అంటూ వచ్చిన ఈ కామెడీ అండ్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ సరదాగా సాగుతూ ఆకట్టుకుంది.ఎక్కడా బోర్ కొట్టకుండా ఎంటర్ టైన్ గా సాగింది.ముఖ్యంగా సినిమాలోని ప్రధాన పాత్రలు, ఆ పాత్రల మధ్య డ్రామా, మరియు నటీనటుల నటన.. మొత్తమ్మీద దర్శకుడు కార్తీక్ రాజు ఈ సినిమాను ఎంటర్ టైన్ గా నడిపారన్నారు. సాంకేతిక విభాగం విషయానికి వస్తే.. కామెడీ సన్నివేశాలను దర్శకుడు కార్తీక్ రాజు బాగా తెరకెక్కించారు. విశాల్ చంద్రశేఖర్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఓకే. సినిమాటోగ్రఫీ కూడా సినిమాకు బాగా ప్లస్ అయింది. సినిమాలోని చాలా సన్నివేశాలను చాలా బ్యూటిఫుల్ గా చిత్రీకరించారు. ప్రవీణ్ ఎడిటింగ్ కూడా బాగుంది. నిర్మాతలు విద్యా కొప్పినీడి, భాను ప్రతాప్, రియాజ్ చౌదరి ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ చిత్రాన్ని నిర్మించారు. వారి నిర్మాణ విలువులు చాలా బాగున్నాయన్నారు.ఈ సమావేశంలో దర్శకుడు కార్తీక్ రాజు,చిత్ర యూనిట్ తదితరులు పాల్గొన్నారు.



## ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి కి వినతి పత్రం అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే బడేసాబ్

**నారాయణపురం,మే 13(ప్రజాక్షేత్రం):**హైదరాబాదు నగరంలోనీ పెద్ద అంబర్ పేట లో భువనగిరి నియోజకవర్గ పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో తెలంగాణ తుర్క కాశ కార్మిక సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ తుర్క కాషా కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె బడేసాబ్ చామల కిరణ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువ తో సత్కరించడం జరిగింది.అనంతరం బడేసాబ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మండే ఎండలో బండలు కొట్టుకుంటూ జీవనం కొనసాగిస్తున్న మా కార్మికులు ఎదుర్కుంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి మా కార్మికుల అభివృద్ధికి పాటుపడాలని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డితో అన్నారు. అదేవిధంగా రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో మా తుర్క కాశ కార్మికుల సమస్యలపై మీ గళం విప్పి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని కోరడం జరిగింది. అనంతరం పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందిస్తూ తెలంగాణలో ప్రత్యేకంగా తుర్క కాశ కార్మికులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని అదేవిధంగా పార్లమెంటు సమావేశాలలో తుర్క కాశా కార్మికుల సమస్యలపై మాట్లాడి కేంద్ర ప్రభుత్వంతో కూడా అభివృద్ధికి నిధులు మంజూరు చేయడానికి కృషి చేస్తాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో తుర్కకాశ కార్మిక సంఘం నాయకులు పుర్లకుంట జానీ తదితరులు పాల్గొన్నారు.




## న్యాయవాదుల అంబలి పంపిణీ కి ముఖ్య అతిథిగా హాజరైన లాయర్స్ ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి

**నారాయణపురం,మే 13(ప్రజాక్షేత్రం):**

హైదరాబాదులోని నాంపల్లి క్రిమినల్ కోర్టులో న్యాయవాదుల సురక్ష సమితి ఆధ్వర్యంలో జరిగిన అంబలి పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని న్యాయవాదులకు కక్షిదారులకు ఎంప్లాయిస్ అందరికీ ఉచిత అంబలిని పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ప్రాక్టీస్ చేస్తూనే ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేస్తున్న హైకోర్టు నరేష్ స్వామిని తెలంగాణ న్యాయవాద సురక్ష సమితి అధ్యక్షుడు అశోక్ ప్రధాన కార్యదర్శి హమ్మద్ కార్యవర్గ సభ్యులు సన్మానించడం జరిగింది.సందర్భంగా నర్రి స్వామి మాట్లాడుతూ న్యాయవాదులకు సంబంధించిన ఎన్నికలలో సామాజిక స్పృహ ఉండి సేవా దృపదమున్న వారిని ఎన్నుకోవాలని తెలియజేశారు తెలంగాణ న్యాయవాద సురక్ష సమితి వాళ్ళు చేస్తున్న ఈ ఉచిత అంబలి కార్యక్రమం చాలా హర్షించదగిన సేవా కార్యక్రమం అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు తిరుపతి వర్మ,వంశీకృష్ణ, మహేష్ బాబు,జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.


# గ్రామాల మధ్య రోడ్ల అనుసంధానంతో సంపద సృష్టించడమే ప్రభుత్వ లక్ష్యం

- సంగారెడ్డి నియోజకవర్గంలో రూపాయలు రూ.90 కోట్లతో రహదారుల నిర్మాణానికి శంకుస్థాపనలు
- సంగారెడ్డి నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తాం
- రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ,సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మాత్యులు దామోదర రాజనర్సింహ
- సంగారెడ్డి నియోజకవర్గన్నీ ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం
- టీజీ ఐ ఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి

**కొండాపూర్,మే 13 (ప్రజాక్షేత్రం):**

సంగారెడ్డి నియోజక వర్గంలో రహదారుల అభివృద్ధి పనులకు రూ.90 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఐబీ చౌరస్తా వద్ద ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను ప్రారంభం చేశారు. పోతిరెడ్డిపల్లి (ఎన్ హెచ్ 65 ) రోడ్డు నుంచి భూలక్ష్మమ్మ, కలివేముల రోడ్డు, సదాశివపేట మండలం ఆత్మకూరు నుండి సింగూరు వరకు కొండాపూర్ మండలంలోని మరేపల్లి నుచి సీతరంకుంటకు గల వివిధ బీటీ రోడ్డు నిర్మాణాలకు ఎంపీ రఘునందన్ రావు,జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి,టీజీ ఐ ఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి లతో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ 15 గ్రామాల్లో రోడ్ల అనుసంధానంతో గ్రామస్థాయిలో సంపదను సృష్టించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.సంగారెడ్డి నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తామన్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి బలమైన రవాణా వ్యవస్థ అవసరం అని ఇందులో భాగంగా గ్రామాల మధ్య రోడ్లను అనుసంధానించడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో బలోపేతం అవుతుందని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.గ్రామాల మధ్య రోడ్ల నిర్మాణం ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్‌కు చేరువ అవడం, చిన్న పారిశ్రామిక యూనిట్ల స్థాపనకు అనుకూల వాతావరణం ఏర్పడటం, యువతకు ఉపాధి అవకాశాలు కలగడం వంటి పలు మార్గాల్లో సంపద సృష్టి జరుగుతుందనీ పేర్కొన్నారు. రహదారులు పూర్తయితే గ్రామాల మధ్య రవాణా వేగ వంతమవుతుందని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ గ్రామాల మధ్య సరైన రవాణా మౌలిక సదుపాయాలు ఉంటే గ్రామీణ ప్రజల జీవనోపాధిలో గణనీయమైన మార్పు వస్తుందనీ పేర్కొన్నారు. టి జి ఐ ఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డి నియోజకవర్గం ఆదర్శంగా తయారు చేస్తామన్నారు.ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తోందని, త్వరితగతిన ఈ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు,ఎమ్మెల్సీ అంజిరెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య,సి డి సి రాంరెడ్డి,ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, ఆర్డిఓ రవీందర్ రెడ్డి,నేషనల్ హైవే అథారిటీ అధికారులు, పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు,ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## మద్యం సేవించి వాహనాలు నడిపినందుకు జైలు శిక్ష విధించిన న్యాయస్థానం

**మాక్లూర్,మే 13(ప్రజాక్షేత్రం):**మద్యం సేవించి వాహనం నడిపిన ఇద్దరు వ్యక్తులకు న్యాయస్థానం ఒకరికి 2రోజులు,మరొకరికి 3 రోజుల జైలు శిక్ష విధించారని మాక్లూర్ ఎస్ ఐ రాజశేఖర్ తెలిపారు. ఇటీవల వాహనాల తనిఖీలు నిర్వహించగా.. మద్యం సేవించి వాహనం నడుపుతున్న మాక్లూర్ మండల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసినట్టు తెలిపారు.మంగళవారం స్పెషల్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ కోర్టు లో హాజరుపరుచగా.. న్యాయమూర్తి నిందితులకు జైలు శిక్ష విధించినట్లు తీర్పు వెల్లడించినట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు.కావున మద్యం తాగి ఎవరూ కూడా వాహనాలు నడపవద్దని.. పట్టుపడితే అది ఎవరైనా సరే జైలుకు వెళ్లాల్సిందేనని స్థానిక ఎస్సై హెచ్చరించారు.






## అవకాశం ఇస్తే రాజకీయాల్లోకి వస్తా

- జర్నలిస్టులకు రూ. 20 లక్షల ప్రమాద బీమా.
- జర్నలిస్టులను రాజకీయంగా వాడుకొని వదిలేస్తారు.
- ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్, సిఏ ఈరవత్రి రాజశేఖర్.

**ఆర్మూర్,మే13(ప్రజాక్షేత్రం):** ఆర్మూర్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవనంలో మంగళవారం నవనాథపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మంచిర్యాల నరేందర్ ఆధ్వర్యంలో ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ రాజశేఖర్ అభినందన సభ నిర్వహించారు.20 లక్షల జర్నలిస్టుల భీమాకు తోడ్పడిన ఈ ఆర్ ఫౌండేషన్ రాజశేఖర్ కు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ఎలాంటి లాభాపేక్ష లేకుండా జర్నలిస్టులు సేవా దృక్పథంతో చెడును వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నారన్నారు.స్థాయిని మించి జర్నలిస్టులు రాత్రింబవళ్లు పనిచేస్తారన్నారు జర్నలిస్టులను రాజకీయ నాయకులు తమ అవసరాలకు వాడుకొని ఆ తర్వాత పట్టించుకోరనీ విమర్శించారు.సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను జర్నలిస్టులు వెలికి తీయాలన్నారు.ప్రజల సమస్యలను ప్రభుత్వం అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించడం గొప్ప విషయం అన్నారు. అందరి కష్ట సుఖాలు రాసే జర్నలిస్టుల సమస్యలను ఎవరు ఏనాడూ పట్టించుకోరన్నారు.దేశ అంతర్గత విషయాలలో జరుగుతున్న అక్రమాలను వెలికితీస్తున్న కలం వీరులు నేటి సమాజానికి ఎంతో అవసరం అన్నారు.ఈ ఆర్ ఫౌండేషన్ ద్వారా విద్య,వైద్య రంగాలలో తన తండ్రి ఈరవత్రి రాందాస్ పేరుపై సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు తాను కిందిస్థాయి నుంచి కష్టపడి వచ్చినందున ప్రతి ఒక్కరి బాధ తెలుస్తుందని వివరించారు.ఒక విద్యావంతుడు ప్రజా ప్రతినిధి అయితే పేద మధ్యతరగతి ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. డబ్బు అనేది శాశ్వతం కాదని, ప్రేమాభిమానాలే శాశ్వతం అన్నారు.పాకిస్తాన్ పై దాడి చేసిన వివిధ దళాల సైనికులకు వందనం అన్నారు. ఇందులో ఫౌండేషన్ సభ్యులు రాంప్రసాద్,కొండి రామచందర్, బాల్కొండ మాజీ జెడ్పిటిసి సభ్యుడు వెంకటేష్, దోమల శ్రీనివాస్,నిట్ శేఖర్,నూకల శేఖర్,క్రాంతి, చెన్న చందు హాజరయ్యారు.

**జర్నలిస్టులకు ప్రమాద భీమా చేయించడం అభినందనీయం..**

ఆర్మూర్ లోని నవనాథపురం ప్రెస్ క్లబ్ లోని సభ్యులందరికీ రూ 20 లక్షల చొప్పున ప్రమాద బీమా చేయించిన ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్,చార్టెడ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్ అభినందనీయమని నవనాథపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మంచిర్యాల నరేందర్ అన్నారు.వార్త సేకరణ కోసం రాత్రింబవళ్లు తిరిగే జర్నలిస్టుల శ్రేయస్సును కోరి పెద్ద మనసుతో ప్రమాద బీమా ఇన్సూరెన్స్ ను చేయించారన్నారు. అంతకుముందు చైర్మన్ పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. జర్నలిస్టుల ప్రమాద బీమా చెక్కులను క్లబ్ అధ్యక్షుడు నరేందర్ కు రాజశేఖర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే ఐజేయు జిల్లా ఉపాధ్యక్షుడు పార్దేం సంజీవ్,ఉపాధ్యక్షుడు ముద్రకోలా వినోద్,కోశాధికారి గోజూరు మహిపాల్,సంయుక్త కార్యదర్శి దినేష్,సాంస్కృతిక కార్యదర్శి సూరిబాబు, సభ్యులు సార్ పుతే శ్రీనివాస్, విన్సెంట్, ఖోడే మనోహర్,గోలి పురుషోత్తం,చరణ్ గౌడ్,షికారి శ్రీనివాస్,గంధం చిరంజీవి,సామ సురేష్, ఏశ్వని నీతిష్,బారడ్ గణేష్, గట్ల వినోద్, గట్టడి అరుణ్, పోహర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## గుంతల మయంగా మారిన రహదారి

**వాహనాల రాకపోకలకు అంతరాయం**

**వలిగొండ,మే 13(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండల పరిధిలోని దుపెల్లి గ్రామం నుండి గోపరాజుపల్లి స్టేజి వరకు ఉన్న మట్టి రోడ్డు గుంతలు ఏర్పడి రావడానికి పోవడానికి చాలా ప్రమాద కారణంగా మారింది. రాత్రివేళ ప్రయాణించాలంటే వాహనదారులు నానా అవస్థలు నానా ఇబ్బందులు పడుతున్నారు.ఎక్కడ పడిపోతామో అని భయంతో ఆందోళన చెందుతున్నారు.తక్షణమే అధికారులు రోడ్డుపై స్పందించి బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని,స్థానిక గ్రామస్తులు మరియు వాహనదారులు కోరుతున్నారు.



## ఓవర్ లోడ్ తో వెళ్తున్న మట్టి లారీలను అడ్డుకున్న గ్రామస్తులు

**ఓవర్ లోడ్ వల్ల రోడ్లు ధ్వంసం అవుతున్నాయని ప్రజల ఆగ్రహం.**

**సుల్తానాబాద్,మే 13,(ప్రజాక్షేత్రం):**ఓవర్ లోడుతో వెళ్తున్న మట్టి లారీలను నారాయణపూర్ గ్రామస్తులు అడ్డుకున్నారు.మంగళవారం సుల్తానాబాద్ మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని శనిగాకుంట చెరువులో ఐదు ఇటుక బట్టీల యజమానులు 105 ట్రిప్పులకు మైనింగ్ అధికారులు,కలెక్టర్ అనుమతులు తీసుకున్నారు. ఒక్కొక్క లారీకి 2వేల700 వందల రూపాయల చొప్పున ప్రభుత్వానికి చెల్లిస్తున్నారు. దీంతో బట్టి యజమానులు సోమవారం చెరువు మట్టి సుమారు 30 ట్రిప్పులు తరలించారు.రెండవ రోజు మంగళవారం 40 టన్నుల ఓవర్ లోడు తో లారీలు నడవడం వల్ల రోడ్లు ధ్వంసం అవుతున్నాయని లారీలను గ్రామస్తులు అడ్డుకున్నారు. పోలీస్ అధికారులు సంఘటన స్థలాన్ని సందర్శించి,బట్టి యజమాలతో మాట్లాడి, గ్రామస్తుల సమస్యను పరిష్కరిస్తామని తెలపడంతో శాంతించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మండల రమేష్,గుడుగుల సతీష్,మూల హరీష్ గౌడ్, భానుచందర్,ఆర్ ఐ వినోద్,రెవెన్యూ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి కూలీల బిల్స్ వెంటనే విడుదల చేయాలి

**బికేయంయు రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య**

**చేవెళ్ల మే 13(ప్రజాక్షేత్రం):**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు చేవెళ్ల నియోజకవర్గం పరిధిలోని నాలుగు మండలాల మహాసభలు అంబేద్కర్ భవన్లో జరిగాయి. ఈ మహా సభలకు ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతాయ్య మాట్లాడుతూ ఉపాధి కూలీలకు పనులు చేసే దగ్గర కనీస వస్తువులైన మంచినీళ్లు టెంటు వైద్య కిట్టు రవాణా సౌకర్యం పారలు గడ్డపారలు ఇలాంటివి లేకుండా సౌకర్యాలు ఏవి లేకుండా పనులు చేయిస్తున్నారని ఇదెక్కడి న్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఉపాధి కూలీలు పనులు చేస్తుంటే కనీస వేతనం కూడా రావడంలేదని ఐదు వారాల నుంచి ఉపాధి కూలి డబ్బులు పెండింగ్లో ఉన్నాయని ఏం తిని పనిచేయాలో కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన అడిగారు ఎన్ఆర్ఈజీఎస్ కు రెండు లక్షల 85 వేలకోట్ల రూపాయలు కేటాయించి కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలి 700 ఇవ్వాలని 200 రోజులు పనులు కల్పించాలని కూలి లందరికీ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని పెండింగ్ బిల్స్ వెంటనే విడుదల చేసి వారి అకౌంట్లో వేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ 2005 కు ముందు వామపక్ష పార్టీలు వ్యవసాయ కార్మిక సంఘాలు వ్యవసాయ కార్మికులకు సమగ్రమైన చట్టం కావాలని పోరాడితే 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వం ఎన్ఆర్ఈజీఎస్ పథకం తీసుకువచ్చి పేద ప్రజలకు పనులు కల్పిస్తుందని అది ఎర్రజెండా సిపిఐపోరాట ఫలితమని కానీ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి పథకానికి నిధుల కోత విధించి నిర్వీరియ పరుస్తూ పథకాన్ని ఎత్తేక్ష దిశలో ఆలోచన చేస్తుందని ఆయన మండిపడ్డారు ఉపాధి కూలీల పథకాన్ని జోలికి వస్తే ఖబర్దార్ అని మోదీ బిజెపిప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కె రామ స్వామి




రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభులింగం బి కే ఎన్ యుజిల్లా అధ్యక్షులు జే అంజయ్య ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ మహిళా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల ఇన్సాప్ జిల్లా అధ్యక్షుడు మక్బూల్ బికేఎంయు నాలుగు మండలాల శంకర్ పల్లి మండల అధ్యక్షులుగా యశోద కార్యదర్శిగా కుందన భాయ్ షాబాద్ మండల అధ్యక్షులుగా వెంకటేష్ కార్యదర్శిగా ఎస్ రాములు మొయినాబాద్ మండల అధ్యక్షులుగా మల్లేష్ కార్యదర్శిగా టీ నర్సింహులు చేవెళ్ల మండల అధ్యక్షులుగా సత్యనారాయణ కార్యదర్శిగా నరసింహులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు నాలుగు మండలాల సిపిఐ మండల కార్యదర్శి నక్క జంగయ్య సత్తిరెడ్డి శ్రీనివాస్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకులు జగ్గారెడ్డిపై అనుచిత వాఖ్యాలు చేయడం సరికాదు : చిన్న ముదిరాజ్



**పటాన్ చెరువు, మే 13(ప్రజాక్షేత్రం):**కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గా రెడ్డి పై వచ్చిన విమర్శలకు ఘాటుగా స్పందిస్తూ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలమురళి కృష్ణ (చిన్న ముదిరాజ్) స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ విమర్శలు హుందాగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత దూషణలు రాజకీయాల్లో తగవని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ పరిణామాలు చూస్తే, తెలంగాణ రాజకీయాల్లో విమర్శలు, ప్రతివిమర్శలు కొనసాగుతున్నాయి. అయితే, రాజకీయ నాయకులు వ్యక్తిగత దూషణలకు కాకుండా, విధానాలపై, పాలనాపై విమర్శలు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిదని అన్నారు. బిజెపి నాయకులు జగ్గారెడ్డిని విమర్శిస్తూ మాట్లాడడం సరికాదని ఆ వ్యాఖ్యలను అనుచితంగా అభివర్ణిస్తూ, కాంగ్రెస్ కార్యకర్తల సహనాన్ని పరీక్షించవద్దని హెచ్చరించారు. వ్యక్తిగత దూషణలు రాజకీయాల్లో తగవని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ప్రజా మద్దతు, రేవంత్ రెడ్డి కి, జగ్గారెడ్డి పాలనపై అభినందనలు, బీజేపీకి అసహనంగా మారుతున్నట్టు ఆయన మీడియాతో తెలిపారు.



## శంకర్ పల్లి మున్సిపల్ కురుమ సంఘం అధ్యక్షుడునిగా ఎన్నికైన కొత్తపల్లి రాజమౌళి

**శంకర్ పల్లి మే 13(ప్రజాక్షేత్రం):**

మంగళవారం రోజు శంకర్ పల్లి మున్సిపల్ కురుమ సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధ్యక్షుని గా కొత్తపల్లి రాజమౌళి నీ ఎన్నుకోవడం జరిగింది అని తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షులు కిష్టగోని సదానందం, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రాపోలు నర్సింలు, అన్నారు ఈ సమావేశం వారి సమక్షంలో శంకర్ పల్లి మున్సిపల్ కార్యవర్గ సభ్యుల ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. గౌరవ అధ్యక్షులు బీర్ల వెంకటేశం (అడ్వకేట్) అధ్యక్షులు కొత్తపల్లి రాజమౌళి, ఉపాధ్యక్షులు కంకంటి బిక్షపతి, సనికే ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి బీర్ల సురేష్, సంయుక్త కార్యదర్శి ఈశ్వరయ్య, కార్యదర్శులు చేవెళ్ల పాండు, ఎస్ వెంకటేష్, అంజయ్య, కోశాధికారి రాగులపల్లి రామచంద్రయ్య, సలహాదారులు కే సత్తయ్య, పాండు, దేవ ఈశ్వరయ్య, మరియు కుల బాంధవులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లాలో అవినీతిని అరికట్టే అధికారులు ఎక్కడ

**జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కాశపాగ ఇమ్మయ్య**



**సంగారెడ్డి మే 13(ప్రజాక్షేత్రం):**సంగారెడ్డి జిల్లాలో ఉన్న ప్రతి ప్రభుత్వ కార్యాలయలలో అవినీతి అధికారుల చిట్టా పెరిగిపోతుంది. అయినా ఎసిబి అధికారులు ఎందుకు స్పందిచడం లేదు జిల్లా మండల కార్యాలయాల్లో అధికారులు అవినీతి కి పాల్పడుతున్నారని జిల్లా అధికారులకు చెప్పిన స్పందించి చర్యలు తీసుకునే అధికారులే కారువయ్యారని ఇమ్మయ్య అన్నారు. ఏ స్థాయిలో ఉన్న ప్రతి ప్రభుత్వ అధికారికి సుమారు 50.000 నుండి 1.00.000 ఆ పైననే జీతభత్యాలు తీసుకుంటున్న గౌరవ అధికారులు దేశానికి అన్నం పెడుతున్న రైతులు చిన్న చిన్న సమస్యల పై అధికారుల దగ్గరకు వెళ్తే వేలల్లో లంచాలు తీసుకోకుండా అస్సలు ఫైల్ కదలని పరిస్థితి నెలకొంటుంది కనీసం సిగ్గు అనిపించదా అని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ప్రభుత్వ అన్ని శాఖల్లో ఇలా ఏ శాఖలో చుసిన అవినీతి అధికారులు ప్రతి రోజు వేల రూపాయలు అవినీతి సంపాదనతో మూడు పువ్వులు ఆరు కాయలుగా కాలం గడిపేస్తున్నారు. అని అయన అన్నారు.

## గురుకుల విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి : సీఎస్ ప్రత్యేక ఆదేశాలు



**హైదరాబాద్ మే 13(ప్రజాక్షేత్రం):** గురుకులాల్లో మెరుగైన సేవలకు తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాలలో నాణ్యమైన భోజనం, చక్కటి మౌలిక సదుపాయాల కల్పించాలని సీఎం ఆదేశించారని, ఆ మేరకు అధికారులు చర్యలు తీసుకోవాలని సీఎస్ సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణా రావు మంగళవారం సెక్రటేరియట్ లో తెలంగాణలోని ప్రభుత్వ సాంఘిక, గిరిజన, మైనారిటీ వసతి గృహాల నిర్వహణపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్‌రామకృష్ణారావు మాట్లాడుతూ.. విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీల చెల్లింపులను నేరుగా విద్యార్థుల బ్యాంక్ అకౌంట్ లలోకి జమ చేసేందుకు తగు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని, అలాగే, డెబిట్ కార్డు తరహాలో ఒక స్మార్ట్ కార్డును అందించడం వల్ల విద్యార్థులకు బ్యాంకింగ్ సేవలపై అవగాహన ఏర్పడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు వారికి కావాల్సిన సబ్బులు, కాస్మోటిక్ వస్తువులు కొనుగోలు చేసుకోవడానికి మహిళా సంఘాలు నిర్వహిస్తున్న మొబైల్ విక్రయ కేంద్రాలతో సమన్వయం చేసుకోవాలని పేర్కొన్నారు. రాబోయే విద్యాసంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ వసతి గృహాలకు సరిపడా నాణ్యమైన సరుకులు, విద్యార్థుల టెక్స్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫామ్స్, బెడ్ షీట్లు, కార్పేట్స్, స్కూల్ బ్యాగ్స్ తదితర సామగ్రి సమకూర్చుకునేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. సరుకుల క్వాలిటీ విషయంలో రాజీపడొద్దని సీఎం ఆదేశించారని, ఆ మేరకు అధికారులు తగు ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలని సీఎస్ సూచించారు. ఈ సమావేశంలో ఎస్సీ డెవలప్ మెంట్ ముఖ్యకార్యదర్శి ఎన్. శ్రీధర్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యాసంస్థల కార్యదర్శి డాక్టర్ ఎ. వర్షిణి, సెర్ప్ సీఈఓ దివ్య, బీసీ వెల్ఫేర్ సెక్రెటరీ ఇ. శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న అనుమతులేని పాఠశాలల్లో విద్యార్థులను అడ్మిషన్లు చెయ్యకండి

- సీబీఎస్ఈ లేని పాఠశాలల్లో కూడా విద్యార్థులను అడ్మిషన్ చేయకండి.
- తల్లిదండ్రులు దయచేసి మీ పిల్లలని అడ్మిషన్ చేయించేటప్పుడు తెలిసిన వారిని సంప్రదించండి.
- చేవెళ్ల లో సీబీఎస్ఈ సిలబస్ కి ప్రభుత్వం ఏ పాఠశాల కి అనుమతి ఇవ్వలేదు.
- ఈ పాఠశాలల్లో విద్యార్థులను అడ్మిషన్ చేయకండి.



**చేవెళ్ల మే 13(ప్రజాక్షేత్రం):**ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, చేవెళ్ల, షాద్నగర్, రాజేంద్రనగర్ , వికారాబాద్ పరిగి, తాండూర్, నియోజకవర్గంలో ఎక్కడ కూడా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా విద్యా సంస్థలు లేవు అన్ని పి డి ఎస్ యు చేవెళ్ల డివిజన్ ప్రధాన కార్యదర్శి బొజ్జ శ్రీకాంత్ అన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు ఒకసారి ఆలోచించి మీ పిల్లలను ఆ పాఠశాలల్లో అడ్మిషన్ చేయాలా వద్దా అనేది నిర్ణయించుకోండి. చేవెళ్ల లో సీబీఎస్ఈ సిలబస్ ఏ పాఠశాలలో అనుమతి లేదు కాబట్టి విద్యార్థుల తల్లిదండ్రులు మీ పిల్లలని అడ్మిషన్ చేసే ముందు ఆలోచించండి మోసపోకండి. పుస్తకాలు, బ్యాగులు, యూనిఫార్మ్స్, షూస్, గైడ్స్, అసైన్మెంట్, రకరకాల ఫీజుల పేరుతో విద్యారంగంలో ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నా, విద్యారంగాన్ని వ్యాపార కేంద్రంగా మార్చిన శ్రీ చైతన్య, నారాయణ , పాఠశాలల్లో మీ విద్యార్థులను అడ్మిషన్ చేయకండి తర్వాత బాధపడకండి. ప్రభుత్వం రంగారెడ్డి జిల్లాలోని చాలావరకు ప్రైవేట్ , మరియు సీబీఎస్ఈ సిలబస్ లేని పాఠశాలల పైన చర్యలు తీసుకుంటున్నట్టు విశ్వసనీయ సమాచారం ఉంది. కాబట్టి విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ విద్యా సంస్థల దోపిడిని అరికట్టేందుకు విద్యార్థుల భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న పాఠశాలల్లో అడ్మిషన్ చేయకండి అని అన్నారు.




## కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక చట్టాలను అడ్డుకోవాలి.

- సాంకేతిక ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ వుల్లా శ్రీనివాస్
- 20న జరిగే దేశ వ్యాప్త కార్మిక సమ్మెకు మద్దతు

**వరంగల్ మే 13(ప్రజాక్షేత్రం):**

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలను అడ్డుకోవాలని సాంకేతిక అఖిల భారత విశ్వవిద్యాలయ ఉద్యోగుల సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు, కేయూ సాంకేతిక ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ వుల్లా శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం కేయూ సాంకేతిక ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఉద్యోగుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ పుల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగ కార్మిక సంఘాల ఐక్యంగా నిర్వహిస్తున్న మే 20 దేశ వ్యాప్తిత సమ్మెకు కేయూ సాంకేతిక ఉద్యోగుల సంఘం తరుపున సంపూర్ణ మద్దతు! ప్రకటించినట్లు వెల్లడించారు. తమ సంఘం నేతృత్వంలో సమ్మెలో భాగంగా మే 20న కేయూ పరిపాలన భవనం ఎదుట మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన తెలుపుతామని పేర్కొన్నారు. కేంద్ర ఉద్యోగ, కార్మిక విధానాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్నాయని చెప్పారు. కేంద్రంలో గతంలో ఉన్న 29 కార్మిక అనుకూల చట్టాలను రద్దు చేసిందన్నారు. 4 కొత్త కార్మిక నిర్బంద చట్టాలు తెచ్చిందన్నారు. గతంలో 10 మం ది పనిచేసే సంస్థలకు బోనస్, పీఎఫ్, గ్రాట్యూటీ సదుపాయాలను వర్తించేవన్నారు. తాజా చట్టాలతో 100 పనిచేసే సంస్థలకు బోనస్, పీఎఫ్, గ్రాట్యూటీ అందే విధంగా నిబంధనలు రూపొందించారని ఆందోళన వ్యక్తం చేశారు. గతం లో 7గురు కార్మికులతో సంఘాలను ఏర్పాటు చేసుకునే వీలుండగా తాజాగా 100 మంది ఉంటేనే సంఘాలను ఏర్పాటు చేసే అవకాశాలున్నాయని చెప్పారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, కార్మిక హక్కుల ఉల్లంఘనలతో పాటు కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేపడుతున్న సమ్మెకు తమ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కేయూ సాంకేతిక ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరీ ఎన్. రాము. గౌరవ అధ్యక్షుడు వి. నందయ్య, కోశాధికారి వి. ప్రేమాసాగర్, జాయింట్ సెక్రటరీ వైబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎడ్యుకేషన్ డిపార్టుమెంటును నాన్ వెకేషన్ డిపార్ట్మెంట్ గా డిక్లేర్ చేయాలి

- అందరిలాగే మాకు 30 సంపాదిత సెలవులు ఇవ్వండి
- పి.ఎస్.హెచ్.ఎం. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇలిటం గాలయ్య డిమాండ్



**శంకర్ పల్లి మే 13(ప్రజాక్షేత్రం):**గత నెలలో ఒక సమావేశం లో ప్రభుత్వ పెద్దలు ఉపాధ్యాయుల సెలవుల విషయంలో ఉపాధ్యాయులను చులకన చేసి మాట్లాడిన విషయం అందరికి తెలిసినదే. విలేకరుల సమావేశంలో .ఎస్. హెచ్.ఎం. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇలిటం గాలయ్య మాట్లాడుతూ ఇలాంటి మాటలతో ఉపాధ్యాయ లోకం మొత్తం మనో వేదనకు గురైందని గుర్తు చేస్తూ మేము కూడా 365 రోజులు పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియచేస్తున్నాము. ఈ వేసవి సెలవులలో ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణలు అని, విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ లు అని నిర్వహించడం వలన ఉపాధ్యాయులందరూ ఎటూ వెళ్ళకుండా హెడ్ క్వార్టర్స్ లోనే ఉండి పోవలసి వచ్చింది. దీని వలన ఉపాధ్యాయులందరూ సెలవులను నష్టపోవలసి వచ్చింది. అయినా ఎలాంటి ఆర్థిక ప్రయోజనాలు పొందలేని పరిస్తితి . విద్యా సంవత్సరంలో పాఠశాల విధులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా బోధనేతర విధులను చెప్పకుండా ఉండాలి కేవలం విద్యా బోధననే జరగాలి అందుకనే ప్రతి సంవత్సరం వేసవి సెలవులలో ట్రైనింగ్స్, సర్వే లు, విద్యా విషయాలకు సంబంధించిన పనులు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియచేస్తున్నాము. సెలవులలో విద్యా శాఖ అప్ప చెప్పిన విధులను చేసిన వారికి పనిచేసిన రోజులతో సంబంధం లేకుండా 30 సంపాదిత సెలవులు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాము ఆయన ఒక ప్రకటన లో తెలిపారు.

## కాల్పుల విరమణపై ప్రజలకు వివరణ ఇవ్వాలి

**సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్**

**సిద్ధిపేటమే 13(ప్రజాక్షేత్రం):**ఉగ్రవాదులకు కుమ్ముకాస్తున్న పాకిస్తాన్ తో యుద్ధం జరుగుతున్న సమయంలో అకస్మాత్తుగా కాల్పుల విరమణ చేయడంపై కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ఎందుకు వెనక్కి తగ్గారో దేశ ప్రజలకు వివరణ ఇవ్వాలి అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ డిమాండ్ చేశారు. సిద్ధిపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ భారతదేశ భూభాగంలోకి చోచ్చుకొచ్చి పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన కాల్పులపై ప్రపంచమంతా తీవ్రంగా ఖండించింది అని అన్నారు. ప్రతీకార చర్యలో భారత సైనికులు ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించిన పాకిస్థాన్ లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసి ఉగ్రవాదులను మట్టుబెట్టారు అని అన్నారు. పాకిస్తాన్ పై భారతదేశం యుద్ధంలో గెలుస్తున్నప్పుడు ఎందుకు వెనక్కి తగ్గారు అని మండిపడ్డారు. దేశం మొత్తం సైనికుల వైపు ఉంటే మోడీ మాత్రం ట్రంప్ వైపు ఉన్నాడు అని కాల్పుల విరమణతో దేశ ప్రజలంతా మోడీని తిట్టుకుంటున్నారు అని అన్నారు. ఆపరేషన్ సింధూరంను అవమానించిన మోదీ. పహల్గాం బాధితులకు ఏం సమాధానం చెప్తారు అని ప్రశ్నించారు. మన దేశం భద్రతపై ట్రంప్ పెత్తనం ఏమిటి అని. అమెరికాలో దాడి చేస్తే పాకిస్తాన్ లోకి వెళ్లి అమెరికా సైనికులు ఉగ్రవాది ఒసామా బిన్ లాడెన్ ను చంప లేదా అని అన్నారు. దేశం మొత్తం కుల మతాలు పార్టీలకు అతీతంగా భారతదేశ సైనికులకు అండగా ఎప్పుడు ఉంటుంది అని అన్నారు. అమెరికా దేశ అధ్యక్షుడు ట్రంప్ మధ్యవర్తిత్వం వహించడం ఉగ్రవాదానికి వత్తాసు పలకడమే అని అన్నారు. ఉగ్రవాదంపై ప్రపంచ దేశమంతా ఒకటిగా ఉండాలని అన్నారు. ఉగ్రవాదులను మనము విడిచి పెట్టినప్పుడు. కర్రెగుట్ట లో కూడా కూంబింగ్ లను ఆపేయాలి అని అన్నారు. కాల్పుల విరమణ వల్ల యుద్ధంలో చనిపోయిన సైనికుల ఆత్మలు ఘోషిస్తాయి అని అన్నారు. అకస్మాత్తుగా మోదీ తీసుకున్న కార్పుల విరమణ పై మోదీ పాత్ర పై సుప్రీంకోర్టు సుమోటో కింద విచారణ చేపట్టాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కేదారి మధు పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గయాజుద్దీన్ మైనార్టీ జనరల్ సెక్రెటరీ హర్షద్. నాజ్జు. బబ్బు రవితేజ తదితరులు పాల్గొన్నారు





## రూ.6 కోట్ల మోసం కేసులో శ్రవణ్ రావు అరెస్టు

- ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న శ్రవణ్‌రావు
- రూ.6 కోట్ల చీటింగ్ ఆరోపణలపై సీసీఎస్ కేసు
- మంగళవారం విచారణ తర్వాత అరెస్ట్ చేసిన పోలీసులు
- అఖండ ఎంటర్‌ప్రైజెస్‌ను మోసగించినట్లు ఫిర్యాదు

**హైదరాబాద్ మే 13(ప్రజాక్షేత్రం):**

సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కీలక నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న శ్రవణ్‌రావు తాజాగా మరో కేసులో అరెస్టయ్యాడు. ఓ చీటింగ్ కేసుకు సంబంధించి సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) పోలీసులు మంగళవారం అతనిని అదుపులోకి తీసుకున్నారు. గతంలో అఖండ ఎంటర్‌ప్రైజెస్ అనే సంస్థకు శ్రవణ్‌రావు 6 కోట్ల రూపాయల మేర నష్టం కలిగించారని, మోసానికి పాల్పడ్డారని ఆరోపిస్తూ బాధితులు సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసుకున్న అధికారులు, విచారణ నిమిత్తం హాజరుకావాల్సిందిగా శ్రవణ్‌రావుకు నోటీసులు జారీ చేశారు. దీంతో మంగళవారం నాడు శ్రవణ్‌రావు సీసీఎస్ అధికారుల ఎదుట విచారణకు హాజరయ్యారు. సుదీర్ఘ విచారణ అనంతరం, ఆయనను అరెస్టు చేసినట్లు పోలీసు వర్గాలు ప్రకటించాయి. శ్రవణ్‌రావును నాంపల్లి కోర్టు న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచేందుకు పోలీసులు తరలించారు. ఇప్పటికే ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న శ్రవణ్‌రావు, ఇప్పుడు చీటింగ్ కేసులో అరెస్టు కావడం గమనార్హం.




## శంషాబాద్ విమానాశ్రయంలో ఉగ్రవాది పట్టివేత?


- వీడియోపై స్పందించిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో
- శంషాబాద్ విమానాశ్రయంలో ఉగ్రవాది పట్టివేత అంటూ ప్రచారం
- సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియో దృశ్యాలు
- అది మాక్ డ్రిల్ వీడియో అని తేల్చిన తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో

**హైదరాబాద్ మే 13(ప్రజాక్షేత్రం):** శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఓ ఉగ్రవాదిని భద్రతా సిబ్బంది పట్టుకున్నారంటూ సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారం తీవ్ర కలకలం రేపింది. దీనికి సంబంధించినదంటూ ఒక వీడియో కూడా వైరల్ అవుతోంది. అయితే, ఈ ప్రచారంలో ఎంతమాత్రం నిజం లేదని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్‌బీ) అధికారులు స్పష్టం చేశారు. ఇది పూర్తిగా నిరాధారమైన వార్త అని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారు తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్న వీడియోపై టీజీసీఎస్‌బీ అధికారులు ఫ్యాక్ట్ చెక్ నిర్వహించారు. ఆ పరిశీలనలో అది నకిలీ వీడియో అని తేలిందని వెల్లడించారు. ఇటీవల శంషాబాద్ విమానాశ్రయంలో భద్రతాపరమైన అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించేందుకు నిర్వహించిన మాక్ డ్రిల్‌కు సంబంధించిన దృశ్యాలను కొందరు దురుద్దేశంతో ఉగ్రవాది పట్టివేత దృశ్యాలుగా చిత్రీకరించి సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేస్తున్నారని టీజీసీఎస్‌బీ పేర్కొంది. ఆ వీడియోలో కనిపిస్తున్నది భద్రతా బలగాలు మాక్ డ్రిల్‌లో భాగంగా చేస్తున్న విన్యాసాలేనని, నిజంగా ఉగ్రవాదిని పట్టుకున్న ఘటన కాదని వివరించారు. ఈ నేపథ్యంలో, ప్రజలు ఆధారం లేని, అధికారికంగా ధృవీకరించని వార్తలను, వీడియోలను విశ్వసించవద్దని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు సూచించారు. ఇలాంటి తప్పుడు సమాచారాన్ని, వదంతులను సామాజిక మాధ్యమాల్లో వ్యాప్తి చేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏదైనా సమాచారంపై అనుమానం ఉంటే, అధికారిక వర్గాల ద్వారా నిర్ధారించుకోవాలని సూచించారు.

## ఎల్ఆర్ఎస్ రాయితీ గడువు పొడిగింపు

**ఈ నెలాఖరు వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు**

**హైదరాబాద్ మే 13(ప్రజాక్షేత్రం):** లే ఔట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ 2020 కింద వచ్చిన దరఖాస్తుల క్లియరెన్స్ కోసం సర్కారు దరఖాస్తుదారులపై ప్రయోగించిన రాయితీ మంత్రం తుస్సుమన్నది. ఫలితంగా నిధుల కోసం ముచ్చటగా మూడోసారి రాయితీతో కూడిన గడువును పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. దరఖాస్తుదారులను రండి బాబూ రండి అంటూ మరోసారి చెల్లించాల్సిన మొత్తం ఫీజులో 25 శాతం రాయితీ ఆఫర్ గడువుని పెంచింది. ఈ నెలాఖరు వరకు మలి విడత క్రమబద్ధీకరణ ఫీజులు చెల్లించుకునేందుకు వీలుగా అవకాశం కల్పించింది. గత ఫిబ్రవరి మాసంలో ఎల్ఆర్ఎస్ 2020 స్కీమ్ దరఖాస్తుల క్లియరెన్స్ విషయాన్ని తెరపైకి తెచ్చిన సర్కార్ మార్చి నెలాఖరులోపు రాయితీతో కూడిన గడువు విధించింది. దీంతో జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని స్థానిక సంస్థల్లో వచ్చిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 25.67 దరఖాస్తుల్లో కనీసం 20 శాతం మంది దరఖాస్తులు కూడా మలి విడత ఫీజు చెల్లింపునకు ముందుకు రాకపోవడంతో ఏప్రిల్ నెలాఖరు వరకు గడువును పెంచటం అనివార్యమైంది. ఈ గడువు లోపు 5 లక్షల 19 వేల మంది ఛార్జీలు చెల్లించారు. ఇప్పటి వరకు కనీసం సగం మంది కూడా ముందుకు రాకపోవడంతో గడువును ఈ నెలాఖరు 31వ తేదీ వరకు వరకు పెంచుతూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.



# ఈటెల ప్రశ్నలకు సమాధానం చెప్పలేక మాటల దాడులు : బీజేపీ ఎమ్మెల్యేలు

**హైదరాబాద్ మే 13(ప్రజాక్షేత్రం):**

గ్రేటర్ పరిధిలో పేదల ఇళ్లను కూల్చివేతలపై ఎంపీ ఈటల రాజేందర్ ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా కాంగ్రెస్ నేతలు పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ చామల , జగ్గారెడ్డి ఎదురుదాడి చేయడం సిగ్గుచేటని బీజేపీ ఎమ్మెల్యేలు మండిపడ్డారు. మంగళవారం దన్‌పాల్‌సూర్యనారాయణ గుప్త, రామారావు పవార్, రాకేష్‌రెడ్డి, హరీష్ సీఎం రేవంత్ రెడ్డి పాలనపై విరుచుక పడ్డారు. ఇష్టానుసారంగా పేదల ఇళ్లను కూల్చివేస్తూ తుగ్లక్ పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి ఓ సైకోలా, శాడిస్టుల వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పేదలకు ఎలాంటి పునరావాసం కల్పించకుండా వారి నివాసాలను హైడ్రా సంస్థ కూల్చివేస్తుండడంతో, పేదలు నిర్వాసితులు అవుతున్న అంశంపై సీఎం స్పందించాలని డిమాండ్‌చేశారు. పేదల పునరావసం గురించి మాట్లాకుండా ఈటె రాజేందర్ పై కాంగ్రెస్ నేతలతో ఎదురు దాడి చేయించడం ముమ్మాటికీ దివాళాకోరు రాజకీయమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.

బట్టలు విప్పి గుంజీలు తీయిస్తానంటూ కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి మాట్లాడడం ఆయన చిల్లర రాజకీయాలకు అద్దం పడుతోంది. కాంగ్రెస్ నేతల కామెంట్లు చూస్తుంటే, సీఎం రేవంత్ రెడ్డి రాసిచ్చిన స్క్రిప్టునే చదివినట్టు ఉంది. ప్రాపకం కోసం, పదవుల కోసం కాంగ్రెస్ నేతలు ఈటెలపై విమర్శలు చేశారని పేర్కొన్నారు. పేదల ఇళ్లను కూల్చుతున్న హైడ్రాకు హైదరాబాదు పాతబస్తీలో ఓ చెరువును ఆక్రమించి ఎంఐఎం అధినేత ఓవైసీ నిర్మించిన కాలేజీని కూల్చే దమ్ములేదా, ఎందుకని బుల్డోజర్లు పాతబస్తీకి పోలేకపోతున్నాయని నిలదీశారు. అకడిమిక్ ఇయర్ మధ్యలో కూల్చితే విద్యార్థులు నష్టపోతారని చెప్పిన హైడ్రాకు ఇపుడు వేసవి సెలవులని గుర్తులేదా అని ప్రశ్నించారు.



## అప్పటి వరకు ఆ నీళ్లు ఇచ్చేదేలే.. పాక్ నెత్తిన భారత్ ఆటమ్ బాంబు



**న్యూఢిల్లీ మే 13(ప్రజాక్షేత్రం):**

కాల్పుల విరమణ అమలులోకి రావడంతో పాకిస్తాన్ కాస్త ఊపిరి పీల్చుకుంది. అయితే పూర్తి స్థాయిలో పాకిస్తాన్ ని క్షమించేది లేదని అంటున్నారు భారతీయ అధికారులు. పాకిస్తాన్ పాపాలకు ప్రాయశ్చిత్తం లేదని, ఉగ్రవాదాన్ని పూర్తిగా పక్కన పెట్టే వరకు ఆ దేశంపై జాలి చూపేది లేదని తేల్చి చెబుతున్నారు. తాజాగా సింధు జలాల పంపిణీ వ్యవహారంపై భారత విదేశాంగ శాఖ అధికారులు మరోసారి స్పష్టత ఇచ్చారు. పాకిస్తాన్ కి సింధు జలాలు వదిలేది లేదని తేల్చి చెప్పారు.

**యుద్ధం ఆగినా..**

పహల్గాం దాడి తర్వాత భారత్‌పాకిస్తాన్ మధ్య ఒక్కసారిగా పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. మతం పేరు అడిగి మరీ పర్యాటకుల్ని చంపిన ఉగ్రవాదుల్ని మట్టుబెట్టేందుకు భారత సైన్యం రంగంలోకి దిగింది. 9 ఉగ్రవాద శిబిరాలపై దాడులు చేసింది. అదే సమయంలో దౌత్యపరమైన ఒత్తిడి తెచ్చేందుకు, పాకిస్తాన్ ని అష్టదిగ్బంధనం చేసేందుకు చర్యలు చేపట్టింది. సింధు జలాల పంపిణీని నిలిపివేసింది. పాకిస్తాన్ కి నీరు ఇచ్చే డ్యామ్ గేట్లు మూసేసింది. దీంతో పాకిస్తాన్ లోని సింధు నదీ పరివాహక ప్రాంతాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. తాగు, సాగు నీటికోసం అలమటిస్తున్నాయి. ఇది పాక్ స్వయంకృతాపరాధం. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాక్, దేశ ప్రజల అవసరాలను పట్టించుకోవడం లేదు. భారత్ ని దెబ్బతీయాలనే ఆలోచనతో అనుకోకుండానే తమ దేశ ప్రజల్ని ఇబ్బందుల్లోకి నెట్టింది పాక్.

ఉగ్రవాదుల్ని మట్టుబెట్టేందుకు భారత్.. ఆపరేషన్ సిందూర్ చేపట్టడంతో పాకిస్తాన్ సైన్యం రంగంలోకి దిగింది. భారత్ కేవలం ఉగ్రవాద శిబిరాలనే టార్గెట్ చేస్తే, పాక్ సైన్యం భారత్ లోని పౌరుల నివాసాలను, భారత సైనిక స్థావరాలను టార్గెట్ చేసింది. అంటే ఒకరకంగా యుద్ధం మొదలు పెట్టింది పాకిస్తానే. అయితే భారత్ మరింత ధీటుగా సమాధానం చెప్పే సరికి పాక్ కాళ్లబేరానికి వచ్చింది. కాల్పుల విరమణకు దిగొచ్చింది. కాల్పుల విరమణ అమలులోకి రావడంతో పాకిస్తాన్ కాస్త ఊపిరి పీల్చుకుంది. అదే క్రమంలో సింధు జలాల విషయంలో కూడా భారత్ సానుకూలంగా స్పందిస్తుందని అనుకుంది పాక్ ప్రభుత్వం. కానీ భారత్ ఈ విషయంలో తగ్గేదే లేదని తేల్చి చెప్పింది. ఉగ్రవాదులకు పాక్ మద్దతు ఉపసంహరించుకునేవరకు సింధు డ్యామ్ నుంచి చుక్క నీటిని కూడా వదిలేది లేదని స్పష్టం చేసింది. సీమాంతర ఉగ్రవాదానికి పాకిస్తాన్ మద్దతు నిలిపివేసే వరకు సింధు జలాల ఒప్పందం నిలిపివేత కొనసాగుతుందని పేర్కొన్నారు భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్.


జమ్మూ కాశ్మీర్ విషయంలో కూడా భారత్ వైఖరిలో ఎలాంటి మార్పు లేదని అధికారులు స్పష్టం చేశారు. ద్వైపాక్షిక చర్చలు మినహా ఎలాంటి మధ్యవర్తిత్వాన్ని భారత్ అంగీకరించదని స్పష్టం చేసారు. ఇక పీఓకేను పాక్ ఖాళీ చేయడం మినహా ఈ సమస్యకు పరిష్కారం లేదని తేల్చి చెప్పారు.

దేశ విభజన తర్వాత పాకిస్తాన్, భారత్ మధ్య అంతర్జాతీయ నదుల విషయంలో 1960లో ఒక ఒప్పందం జరిగింది. దీని ప్రకారం తూర్పు నదులైన రావి, బియాస్, సట్లెజ్‌పై భారతదేశానికి నియంత్రణ ఉంటుంది. పశ్చిమ నదులైన సింధు, చీనాబ్, జీలంపై పాకిస్తాన్ కి హక్కులు ఉంటాయి. అయితే సింధు నది విషయంలో భారత్ లో ఉన్న డ్యామ్ గేట్లు ఎత్తితేనే పాకిస్తాన్ కి నీరు వెళ్తుంది. దీనికోసం ఒప్పందం జరిగింది. అయితే పహల్గాం అటాక్ తర్వాత ఏప్రిల్ 23న సింధు జలాల ఒప్పందాన్ని నిలిపవేస్తున్నట్టు భారత ప్రభుత్వం ప్రకటించింది. తాజాగా కాల్పుల విరమణ నేపథ్యంలో ఈ వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. అయితే ఉగ్రవాదానికి పాక్ మద్దతు ఉపసంహరించుకునే వరకు సింధు జలాల విషయంలో తమ వైఖరి మారదని భారత్ స్పష్టం చేయడం విశేషం.

## వ్యక్తి ప్రాణం తీసిన మటన్ ముక్క!



**నిజామాబాద్ మే 13(ప్రజాక్షేత్రం):** ప్రమాదం ఎప్పుడు ఏ రూపంలో ముంచుకొస్తుందో.. ఎప్పుడు ఎలా ప్రాణం పోతుందో తెలియని రోజులివి. అయితే చాల వరకు ప్రాణాపాయాలను మనుషులు తమ నిర్లక్ష్యంతో కొని తెచ్చుకుంటుంటారు. ఓ వ్యక్తి పండుగ విందు భోజనానికి వెళ్లి భోజనం చేస్తూ మటన్ ముక్క గొంతులో ఇరుక్కుని మరణించిన ఘటన వైరల్‌గా మారింది. నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం సుద్దులం తండాలో ఈ విషాదకరమైన ఘటన చోటుచేసుకుంది. స్థానిక ఎస్ఐ సునీల్ కథనం మేరకు సుద్దులం తండాలో ఇటీవల జగదాంబదేవి, సేవాలాల్ మహరాజ్ విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సం నిర్వహించార. ఈ సందర్భంగా తండావాసులు ఆదివారం తమ తమ ఇళ్లలో విందు భోజనం ఏర్పాటు చేసుకున్నారు. తండాకు చెందిన ఫకీరా అనే వ్యక్తి తన స్నేహితులను భోజనానికి పిలిచాడు. కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండలం బొప్పస్‌పల్లి తండాకు చెందిన తారాసింగ్(48) మిత్రుడు ఫకినా ఇంటికి విందు భోజనానికి వెళ్లాడు. అందరూ కలిసి రాత్రి భోజనం చేస్తుండగా.. తారాసింగ్ గొంతులో మటన్ ముక్క ఇరుక్కుపోయింది. దీంతో అతడు ఊపిరాడక తీవ్రంగా ఇబ్బంది పడ్డాడు. అక్కడున్న వారు సహాయక చర్యలు చేపట్టిన శ్వాస ఆడక కుప్పకూలిపోయాడు. వెంటనే అతడిని ఆసుపత్రికి తీసుకెళ్లారు. అంతలోపునే తారాసింగ్ ప్రాణాలు కోల్పోయాడు. మృతుడి భార్య యమునా బాయి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహన్ని పోస్టుమార్టం తరలించారు. ఒకవైపు గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ఠాపనోత్సం జరిగిన క్రమంలో ఈ విషాదకర ఘటన చోటుచేసుకోవడంతో గ్రామంలో విషాదం నెలకొంది.



## హైదరాబాద్‌లో రాంగ్‌రూట్‌లో దూసుకొచ్చిన టాలీవుడ్ హీరో!... అడ్డుకున్న ట్రాఫిక్ కానిస్టేబుల్

- జూబ్లీహిల్స్‌లో ట్రాఫిక్ ఉల్లంఘన ఘటన
- రాంగ్ రూట్‌లో కారు నడిపిన హీరో బెల్లంకొండ శ్రీనివాస్
- ట్రాఫిక్ కానిస్టేబుల్ ఆపడంతో వెనుదిరిగిన నటుడు

**హైదరాబాద్ మే 13(ప్రజాక్షేత్రం):**

టాలీవుడ్ యువ కథానాయకుడు బెల్లంకొండ శ్రీనివాస్ హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి వార్తల్లో నిలిచారు. ఆయన రాంగ్ రూట్‌లో కారు నడుపుతూ పోలీసులకు చిక్కడం, ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం కావడంతో ఈ ఘటన చర్చనీయాంశమైంది. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ జర్నలిస్ట్ కాలనీ ప్రాంతంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. బెల్లంకొండ శ్రీనివాస్ స్వయంగా తన కారును నడుపుకుంటూ రాంగ్ రూట్‌లో దూసుకొచ్చారు. ఆ సమయంలో అక్కడే విధుల్లో ఉన్న ఓ ట్రాఫిక్ కానిస్టేబుల్, నిబంధనలకు విరుద్ధంగా వస్తున్న కారును గమనించి వెంటనే అడ్డుకున్నారు. కానిస్టేబుల్, కారు నడుపుతున్నది హీరో బెల్లంకొండ శ్రీనివాస్ అని గుర్తించి, రాంగ్ రూట్‌లో ఎందుకు ప్రయాణిస్తున్నారని ప్రశ్నించారు. దీంతో శ్రీనివాస్ తన వాహనాన్ని అక్కడి నుంచి వెనక్కి తీసుకుని వెళ్లిపోయారు. ఈ ఘటన మొత్తాన్ని అక్కడున్న కొందరు వ్యక్తులు తమ మొబైల్ ఫోన్లలో చిత్రీకరించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో క్లిప్‌లు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

## శాతవాహన వర్శిటీలో 'లా కాలేజీ'కి బార్ కౌన్సిల్ ఆమోదం..

- శాతవాహన వర్శిటీలో 'లా కాలేజీ'కి బార్ కౌన్సిల్ ఆమోదం..
- ఈ విద్యా సంవత్సరం నుండే అడ్మిషన్లు షురూ..
- ఫలించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కృషి..
- గతంలో న్యాయశాఖ మంత్రిని కలిసిన బండి సంజయ్..

**కరీంనగర్ మే 13(ప్రజాక్షేత్రం):** కరీంనగర్‌లోని శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో లా కాలేజీ (న్యాయ కళాశాల) మంజూరు కోసం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన కృషి ఫలించింది. లా కాలేజీ అనుమతికి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆమోదం తెలిపింది. ఈ విద్యా సంవత్సరం నుంచే అడ్మిషన్లు ప్రారంభం కానున్నాయి. 120 మంది విద్యార్థులతో (రెండు సెక్షన్లు) ఎల్ఎల్‌బీ కోర్సు ప్రారంభం కానుంది. అయితే, శాతవాహన వర్శిటీలో లా కళాశాల మంజూరు చేయాలని కోరుతూ వర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమేశ్ కుమార్ గతంలో బండి సంజయ్ ను కోరారు. ఈ నేపథ్యంలో గత నెల మొదటి వారంలో వీసీ ఉమేశ్, మాజీ మేయర్ సునీల్ రావును వెంటబెట్టుకుని ఢిల్లీలోని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్‌ను కలిసి లా కాలేజీని మంజూరు చేయాలని బండి సంజయ్ కోరారు.

అయితే, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఈ విషయంపై వర్చువల్ గా శాతవాహన వర్శిటీని తనిఖీ చేయడంతో పాటు వివరణలతో కూడిన నివేదిక కోరినట్లు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్ కు విషయాన్ని హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ గుర్తు చేశారు. బార్ కౌన్సిల్ ఆదేశాల మేరకు వివరణాత్మక నివేదికను పంపినట్లు పేర్కొన్నారు. బండి సంజయ్ వినతికి సానుకూలంగా స్పందించిన అర్జున్ మేఘ్వాల్ అతి త్వరలోనే శాతవాహన వర్శిటీకి అనుబంధంగా లా కాలేజీకి అనుమతి ఇవ్వడంతో పాటు వచ్చే విద్యా సంవత్సరం నుంచి కోర్సు ప్రారంభమైతుందని హామీ ఇచ్చారు. ఇక, న్యాయశాఖ మంత్రి ఇచ్చిన మాట ప్రకారం లా కాలేజీ అనుమతికి రావడంతో.. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అర్జున్ మేఘ్వాల్ తో పాటు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు కేంద్రమంత్రి బండి సంజయ్ కృతజ్ఞతలు తెలిపారు.





# రిటైర్మెంట్ తర్వాత ఎలాంటి పదవులూ స్వీకరించను

- చివరి రోజు విధి నిర్వహణల అనంతరం సిజెఐ ఖన్నా వెల్లడి
- కొత్త సిజెఐగా గవాయ్ బాధ్యతలు

**న్యూఢిల్లీ బ్యూరో మే 13(ప్రజాక్షేత్రం):** పదవీ విరమణ తర్వాత ఎటువంటి అధికారిక పదవులను చేపట్టబోనని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా స్పష్టం చేశారు. సిజెఐగా సంజీవ్ ఖన్నా పదవీ కాలం మంగళవారంతో ముగిసింది. సుప్రీంకోర్టులో చివరి రోజు బెంచ్ కార్యకలాపాలు ముగిసిన అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఖన్నా మాట్లాడుతూ పదవీ విరమణ తర్వాత ఎటువంటి అధికారిక పదవులను చేపట్టబోనని స్పష్టం చేశారు. న్యాయవ్యవస్థలో ఏదైనా చేయాలని అనుకొంటున్నట్లు చెప్పారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవీ విరమణ నేపథ్యంలో సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేసింది. కాగా హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మ నివాసంలో నోట్ల కట్టలు కనుగొనడంపై మీడియా ప్రతినిధులు అడిగిన ఒక ప్రశ్నకు సిన్హా సమాధానమిస్తూ. న్యాయవ్యవస్థ ఆలోచన నిర్ణయాత్మకం, న్యాయనిర్ణేతగా ఉండాలని అన్నారు. 'మేము ప్లస్, మైనస్‌లు అన్నీ పరిశీలిస్తాం.ఆ తర్వాత హేతుబద్ధంగా అన్ని అంశాలను ఆలోచిస్తాం. అవన్నీ సరయిన నిర్ణయం తీసుకోవడానికి తోడ్పడతాయి' అని అన్నారు. భారత 51వ ప్రధాన న్యాయమూర్తిగా సంజీవ్ ఖన్నా 2024 ఏప్రిల్ 11న బాధ్యతలు చేపట్టారు. జస్టిస్ సంజీవ్ ఖన్నాకు దివంగత మాజీ న్యాయమూర్తి హెచ్‌ఆర్ ఖన్నా సమీప బంధువు. 2005లో ఢిల్లీ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయినఖన్నా తదుపరి ఏడాది శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2019 జనవరి 19న సుప్రీంకోర్టు జడ్జిగా, నవంబర్ 11న సిజెఐగా బాధ్యతలు చేపట్టారు.

**నేడు కొత్త సిజెఐగా గవాయ్ ప్రమాణం**

కాగా భారత 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ బిఆర్ గవాయ్ బుధవారం(14న) బాధ్యతలు చేపట్టనున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నూతన సిజెఐతో ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. సీనియారిటీపరంగా తన తర్వాతి స్థానంలో ఉన్న గవాయ్ పేరును ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి ఖన్నా గతంలో సిఫార్సు చేయగా కేంద్రప్రభుత్వం ఆమోదం తెలిపింది. 6 నెలలుకు పైగా సిజెఐ పదవిలో కొనసాగనున్న గవాయ్ నవంబర్ 23న పదవీ విరమణ చేయనున్నారు.



# మంత్రి వర్సెస్ ఐఏఎస్‌లు ?

- ఆ శాఖలో మంత్రికి తెలియకుండానే నిర్ణయాలు...!
- మహిళా శిశు సంక్షేమశాఖలో కోల్డ్‌వార్
- త్వరలోనే సిఎం వద్దకు పంచాయితీ

**హైదరాబాద్ మే 13(ప్రజాక్షేత్రం):** ఆ శాఖలో మంత్రి తెలియకుండానే నిర్ణయాలు అమలవుతున్నాయి. ఈ మధ్య బెంచీల కొనుగోళ్లకు సంబంధించిన టెండర్‌ల విషయమై మంత్రికి తెలియకుండానే అధికారులు ఆపివేయడంతో ప్రస్తుతం ఈ అంశం వివాదాస్పదం అవుతోంది. మహిళా శిశుసంక్షేమ శాఖలో ప్రస్తుతం మంత్రి వర్సెస్ ఐఏఎస్‌ల మధ్య కోల్డ్‌వార్ కొనసాగుతోందని సచివాలయ వర్గాలు పేర్కొంటుండగా త్వరలోనే ఈ పంచాయితీ సిఎం వద్దకు వెళ్లనుంది. ప్రస్తుతం మహిళా శిశుసంక్షేమ శాఖ అంగన్‌వాడీల కోసం 40 వేల బెంచీలను కొనుగోలు చేయడానికి టెండర్‌లను పిలిచింది. ఈ నేపథ్యంలోనే టెండర్‌లో నాలుగు సంస్థలు పాల్గొన్నాయి. దీంతో ఆ కంపెనీలకు అర్హత లేదని, ఈ టెండర్‌లను ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆపివేసినట్టుగా తెలిసింది. దీంతో టెండర్‌ల ఆపివేత విషయమై కొందరు మంత్రి సీతక్క దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఈ విషయమై సంబంధిత ఐఏఎస్‌లను మంత్రి సీతక్క అడగ్గా వారు నిర్లక్షంగా సమాధానం ఇచ్చినట్టుగా తెలిసింది. దీంతోపాటు సిఎంఓ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు తాను ఈ నిర్ణయం తీసుకున్నానని ప్రిన్సిపల్ సెక్రటరీ మంత్రి సీతక్కతో పేర్కొన్నట్టుగా తెలిసింది. అయితే టెండర్‌ల ఆపివేత గురించి ఎందుకు తన దృష్టికి తీసుకురాలేదని, సిఎంఓ నుంచి ఫోన్ వచ్చినప్పుడు ఎందుకు తనకు చెప్పలేదని మంత్రి అడగ్గా ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నిర్లక్షంగా సమాధానం ఇచ్చినట్టుగా సమాచారం. తన శాఖలో తనకు తెలియకుండానే అధికారులు నిర్ణయాలు తీసుకోవడంపై మంత్రి సీతక్క ఐఏఎస్‌లపై ఆగ్రహం వ్యక్తం చేసినట్టుగా తెలిసింది. ఇలా మంత్రికి తెలియకుండానే ఆ శాఖలో ఐఏఎస్‌లు నిర్ణయాలు తీసుకుంటున్నారని, గతంలో కూడా ఇలాగే జరిగిందని ఆ శాఖలో పనిచేసే వారు పేర్కొంటుండడం విశేషం. త్వరలోనే ఈ విషయాన్ని సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని మంత్రి సీతక్క నిర్ణయించినట్టుగా సమాచారం. రాష్ట్రంలో సుమారుగా 35 వేల అంగన్‌వాడీలు ఉండగా 40 వేల బెంచీలను ఆయా అంగన్‌వాడీలకు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే మహిళా శిశు సంక్షేమ శాఖ ఈ టెండర్‌లను పిలిచింది. గతంలోనూ కోడిగుడ్ల టెండర్ విషయం కూడా వివాదస్పదం అయ్యింది.

# అఘోరీపై కేసు



**కరీంనగర్, మే 13(ప్రజాక్షేత్రం):** తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల సంచలనంగా మారిన అఘోరీని కేసులు వెంటాడుతున్నాయి. పూజల పేరుతో ఓ మహిళను మోసం చేసిన కేసుకు సంబంధించి ఇప్పటికే డిమాండ్‌లో ఉండగా, తాజాగా అత్యాచారం కేసు నమోదు అయింది. కరీంనగర్ జిల్లా కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో ఈ కేసు ఫైల్ అయింది. సనాతన ధర్మం పేరుతో ఫోన్‌లో పరిచయం పెంచుకొని తనను లొంగదీసుకున్నాడని అఘోరీపై బాధితురాలు ఫిర్యాదు చేసింది. తనతో అసభ్యంగా ప్రవర్తించినట్లు ఫిర్యాదులో పేర్కొంది. కొత్తపల్లి కెనాల్ వద్దకు తీసుకెళ్లి తన ప్రైవేట్ పార్ట్‌స్‌పై చేతులు వేశాడని ఆరోపించింది. బలవంతంగా కొండగట్టు తీసుకెళ్లి మెడలో తాళి కూడా కట్టాడని తెలిపింది. ఆపై తనపై అత్యాచార యత్నం చేయబోయాడని ఆరోపించింది. అంతటితో ఆగకుండా బెదిరించి రూ.3 లక్షల రూపాయలు తీసుకున్నాడని బాధితురాలు పోలీసులకు వివరించింది. ఈ విషయాన్ని బయటపెడితే చంపేస్తానంటూ బెదిరించాడని పేర్కొంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు అఘోరీపై 64(1), 87 318(4) 351(2) సెక్షన్ల కింద పోలీసులు కేసు పెట్టారు.

# విద్యుత్తు సంస్థల్లో ఏడాదిగా సాగతీత.. కొలిక్కిరాని కొత్త డైరెక్టర్ల నియామకం

**హైదరాబాద్ మే 13(ప్రజాక్షేత్రం):** రాష్ట్రంలో విద్యుత్తు సంస్థలకు కొత్త డైరెక్టర్ల నియామకం సీరియల్‌ను తలపిస్తున్నది. ఏడాది నుంచి కొలిక్కి రావడమే లేదు. ఎట్టకేలకు గత నెలలో డైరెక్టర్ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలను మాత్రం పూర్తిచేశారు. ఇక అంతా అయిపోయింది. అర్డర్లు రావడమే తరువాయి అన్నట్టుగా ప్రచారం జరిగింది. ఆ తర్వాత ఏమయ్యిందో కాని నెల గడిచినా కొత్త డైరెక్టర్ల నియామకం జరగనేలేదు. ఆ అంశాన్ని పెండింగ్‌లో పెట్టేశారు. సాగదీతలు, సాచివేతలతో సర్కారు కాలం వెల్లదీస్తున్నది. రాష్ట్రంలో టీజీ ట్రాన్స్‌కో, టీజీ జెన్‌కో, టీటీఎస్పీడీసీఎల్, టీజీఎన్పీడీసీఎల్ సంస్థల్లో కొత్త డైరెక్టర్ల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం 2024 జనవరిలో నోటిఫికేషన్‌ను జారీచేసింది. ఆశావాహుల నుంచి దరఖాస్తులను స్వీకరించింది. 91 మంది 152 దరఖాస్తులను సమర్పించారు. ఆ తర్వాత జరిగిన ఇంటర్వ్యూలకు కొందరు అనర్హులను పిలిచారన్న ఆరోపణలు వచ్చాయి. దీని వెనుక భారీ ఎత్తున నగదు చేతులు మారిందన్న ప్రచారం జరిగింది.

**తొలగింపులపై తాత్సారం**

విద్యుత్తు సంస్థల్లో డైరెక్టర్లుగా కొనసాగుతున్న రిటైర్డ్ ఉద్యోగులందరినీ 2025 మార్చి 31లోగా తొలగించాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. దీంతో పాత వారి స్థానంలో కొత్త వారిని నియమిస్తారని అంతా అనుకున్నారు. కానీ, విద్యుత్తు సంస్థల్లో డైరెక్టర్లుగా కొనసాగుతున్న రిటైర్డ్ ఉద్యోగులను తొలగించనేలేదు. పైగా కొత్త డైరెక్టర్లను నియమించనూలేదు. ట్రాన్స్‌కో జేఎండీ శ్రీనివాసరావును ప్రభుత్వం తాజాగా ఈఆర్సీ సభ్యుడిగా నియమించింది. దీంతో ఈ పోస్టు ఖాళీ అయింది. ట్రాన్స్‌కో ట్రాన్స్‌మిషన్ డైరెక్టర్ జగత్‌రెడ్డి ఇటీవలే రాజీనామా చేశారు. గతంలో ఓ ఇద్దరు డైరెక్టర్లు రాజీనామా చేశారు. ప్రస్తుతం ఉన్న డైరెక్టర్లకే అదనపు బాధ్యతలను అప్పగిస్తూ వస్తున్నారు. దీంతో విద్యుత్తు సంస్థల్లో పాలన గాడితప్పింది.





క్షేత్రస్థాయిలో సిబ్బందికి అనేక సమస్యలు నిత్యం ఎదురవుతున్నాయి.



# సమన్వయంతో ముందుకెళ్లాలి

- అటవీ పార్కుల అభివృద్ధిపై దృష్టి పెట్టాలి
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్ మే 13(ప్రజాక్షేత్రం):** శాఖల మధ్య సమన్వయంతో ముందుకెళ్లాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు సూచించారు. సచివాలయంలో మంగళవారం ప్రధాన అటవీ సంచాలకులు (పీసీసీఎఫ్) సువర్ణ, అటవీ అభివృద్ధి సంస్థ (ఎఫ్డీసీ) మేనేజింగ్ డైరెక్టర్ సునీత భగవత్‌తో సమీక్షించారు. ఖమ్మం జిల్లా ఎల్‌డబ్ల్యూ రోడ్ల అభివృద్ధిపై, ఖమ్మం, సత్తుపల్లి, కొత్తగూడెంలో అటవీ పార్కుల అభివృద్ధిపై, ఇతర సంబంధిత అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పార్కులను అభివృద్ధి చేస్తేనే వన్యప్రాణుల మనుగడ ఉంటుందన్నారు. అందుకోసం భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించడంతో పాటు పనులు వేగవంతం చేయాలని సూచించారు. అధికారులు విధుల్లో నిత్యం అప్రమత్తంగా ఉండి పనుల పూర్తికి చర్యలు తీసుకోవాలన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు అర్హులం కాదా..?

- ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి, ఎమ్మెల్యే జారేను నిలదీసిన గిరిజన మహిళలు
- దశలవారీగా మంజూరు చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే

**అశ్వారావుపేట, మే 13(ప్రజాక్షేత్రం):** 'మేము ఇందిరమ్మ ఇండ్లకు అర్హులం కాదా? మాకు ఎందుకు మంజూరు చేయలేదు? కాంగ్రెస్ సానుభూతిపరులు, అనుచరులకే ఇందిరమ్మ కమిటీలు ఇండ్లు మంజూరు చేస్తున్నాయి, వెంటనే కమిటీలను మార్చాలి' అంటూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కావడిగుండ్లలో గిరిజన మహిళలు ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి, ఎమ్మెల్యే ఆదినారాయణను నిలదీశారు.

సోమవారం ఎమ్మెల్యే, ఎంపీ స్థానికంగా సీసీ రోడ్లను ప్రారంభించారు. కావడిగుండ్లలో మహిళలతో వారు మాట్లాడగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరుపై నిలదీశారు. స్పందించిన ఎమ్మెల్యే పది రోజుల్లో ఎమ్మెల్యే కోటా కింద ఐదు ఇండ్లు మంజూరు చేస్తానని, దశలవారీగా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.



# హైదరాబాద్‌లో ఐపీఎల్ మ్యాచ్‌లు జరగకపోవడానికి అసలు కారణం ఇదే.?!

**హైదరాబాద్ మే 13(ప్రజాక్షేత్రం):** ఐపీఎల్ 2025 మే 17 నుంచి మళ్లీ ప్రారంభమవుతున్నట్లు బీసీసీఐ తాజాగా ప్రకటించిన విషయం తెలిసిందే. భారత్, పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా మే 8న ఐపీఎల్ నిలిపివేయబడిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా ప్రభుత్వ వర్గాలు, భద్రతా సంస్థలు, టోర్నీ నిర్వాకులతో విస్తృతంగా చర్చించిన అనంతరం మళ్లీ టోర్నీ కొనసాగించేందుకు బీసీసీఐ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అందుకు తగ్గట్టుగానే కొత్త షెడ్యూల్ ను కూడా ప్రకటించింది.

ఇక కొత్త షెడ్యూల్ ప్రకారం ఐపీఎల్ 2025లో జరగాల్సిన 17 మ్యాచ్‌లు దేశంలోని 6 ప్రధాన నగరాల్లో నిర్వహించనున్నారు. ఇందులో భాగంగానే మే 17న బెంగళూరు వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్ (KKR), రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (RCB) మధ్య మ్యాచ్‌తో టోర్నీ మళ్లీ ప్రారంభమవుతుంది. కొత్త షెడ్యూల్ ప్రకారం లీగ్ దశ మే 27న ముగియనుండగా.. మే 29న క్వాలిఫయర్ 1, మే 30న ఎలిమినేటర్, జూన్ 1న క్వాలిఫయర్ 2 మ్యాచ్‌లు గరుగుతాయి. ఇక చివరగా ఫైనల్ మ్యాచ్ జూన్ 3న అహ్మదాబాద్ వేదికగా జరగనుంది.



ఇకపోతే, గత షెడ్యూల్ ప్రకారం హైదరాబాద్‌లో జరగాల్సిన ఎలిమినేటర్, క్వాలిఫయర్ రెండు కీలక మ్యాచ్‌లను బీసీసీఐ తాజా షెడ్యూల్‌లో తొలగించింది. దీనికి ప్రధాన కారణం హైదరాబాద్ నగరం ప్రస్తుతం "రెడ్ జోన్" కింద ఉండటంతో భద్రతాపరంగా పూర్తి హామీ ఇవ్వలేమని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(HCA) అభిప్రాయపడటంతో బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అంతేకాదు, షెడ్యూల్ ప్రకారం హైదరాబాద్‌లో జరగాల్సిన ఒక లీగ్ మ్యాచ్‌ను కూడా ఢిల్లీకి తరలించింది. దీంతో హైదరాబాద్ అభిమానుల్లో తీవ్ర నిరాశ నెలకొంది. ఇక మిగతా మ్యాచ్‌లు బెంగళూరు, జైపూర్, అహ్మదాబాద్, లక్నో, ఢిల్లీ, ముంబై వేదికలపై కొనసాగనున్నాయి. ప్లేఆఫ్స్ మ్యాచ్‌ల ఖచ్చితమైన వేదికల వివరాలను కూడా త్వరలో ప్రకటించనున్నట్లు బోర్డు తెలిపింది.

# నీరు, ఆహారం విషయంలో ఎటువంటి అశ్రద్ధ వహించవద్దు..

**హైదరాబాద్ మే 13(ప్రజాక్షేత్రం):** మంత్రి కొండా సురేఖ అధ్యక్షతన వన్యప్రాణి సంరక్షణ బోర్డు సమావేశం నేడు (మే 13)న జరిగింది. అడవుల్లో అగ్ని ప్రమాదాలు, వాటి నివారణ, వన్యప్రాణి సంరక్షణ చర్యలపై రాష్ట్ర అటవీ, పర్యారణ, దేవాదాయ శాఖ మంత్రి సంబంధిత ఉన్నతాధికారుల సమీక్షలో చర్చించారు. రాష్ట్రంలోని వివధ జోన్ల సీసీఎఫ్ లు, అన్ని జిల్లాల డీఎఫ్ఓలతో స్టేట్ పీసీసీఎఫ్ (హెచ్‌ఓఎఫ్ఎఫ్) డాక్టర్ సువర్ణతో కలసి మంత్రి సురేఖ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అలాగే తెలంగాణ రాష్టవ్యాప్తంగా ఉన్న అడవుల్లో అగ్ని ప్రమాదం నివారణకు ఏం పరికరాలు వాడుతున్నారని అధికారులను ఆరా తీశారు మంత్రి సురేఖ. ఇంకా ఎక్కడైన ఒకేసారి పెద్ద అగ్ని ప్రమాదాలు జరిగితే వాటిని నివారించేందుకు అన్ని పరికరాలు అందుబాటులో ఉన్నాయా? లేదా? అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు.

మరోవైపు, ఏ జిల్లాలో ఎక్కువ అగ్నిప్రమాదాలున్నాయి..? వాటి వల్ల వన్యప్రాణులు ఇబ్బందులు పడకుండా ఏం చర్యలు తీసుకుంటున్నారని మంత్రి సురేఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాగా, వైల్డ్ లైఫ్ బోర్డు ఉన్నతాధికారులు అందుకు సంబంధించిన వివరాలను మంత్రికి తెలిపారు. వేసవి దృష్ట్యా అడవుల్లో, జూలలో వన్యప్రాణుల, ఇతర జంతవులకు తగిన తాగునీటి సదుపాయాల కల్పన విషయాలపై ఆరా తీశారు మంత్రి.

అయితే, ఈ వేసవిలో జంతువుల కోసం 2168 నీటి గుంతలు ఏర్పాటు చేసినట్టు మంత్రికి అధికారులు వివరించారు. నీటి గుంతల్లోకి నీటిని ట్రాక్టర్ ట్యాంకర్ల ద్వారా ఎప్పటికప్పుడు తీసుకువస్తున్నట్టు అధికారులు తెలిపారు. నెహ్రూ జూ పార్కు, వరంగల్ జూ పార్కులలో ప్రత్యేక ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంత్రి సురేఖ అధికారులకు సూచించారు. వన్యప్రాణులకు నీరు, ఆహారం విషయంలో ఎటువంటి అశ్రద్ధ వహించద్దని మంత్రి సురేఖ ఆదేశాలు జారీ చేసారు. ప్రత్యేకంగా నీటి లభ్యత ఉన్న ఆహార పదార్థాలు, పండ్లను (దోసకాయ, పుచ్చకాయ వంటి) వాటికి ఆహారం అందజేయాలని మంత్రి సూచించారు.



# చెంచులకు ఒకే దశలో 9 వేల ఇందిరమ్మ ఇళ్లు

**హైదరాబాద్ మే 13(ప్రజాక్షేత్రం):** ప్రతిపక్ష ఎమ్మెల్యేలకూ ఇందిరమ్మ ఇళ్ల కోటా కేటాయిస్తామని.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలా తాము చేయబోమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం మంత్రి పొంగులేటి మీడియాతో చిట్ చాట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెంచులకు ఒకే దశలో 9 వేల ఇందిరమ్మ ఇళ్లు త్వరలో ఇస్తామని చెప్పారు. పొలిటికల్‌గా తమకు నష్టం జరిగినా అత్యంత పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. 600 చదరపు అడుగుల నిబంధన అనేది పేదవారికి లబ్ధి జరగాలనే పెట్టామని చెప్పారు. తెలంగాణ నుంచి ఏపీలో కలిసిన 7 మండలాల ప్రజల స్థానికతపై త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు.

తరతరాలుగా సొంత ఇళ్లకు నోచుకోని చెంచుల సొంతింటి కలను సీఎం రేవంత్ నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం సాకారం చేయబోతున్నదని మంత్రి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలోని ఉట్నూరు, భద్రాచలం, మున్ననూర్, ఏటూరు నాగారం ఐటీడీఏల పరిధిలో సచ్యురేషన్ పద్ధతిలో దాదాపు 9వేలరేపైగా చెంచు కుటుంబాలను గుర్తించడం జరిగిందని, వీరందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్లపై మంగళవారం సచివాలయంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో శాశ్వత గృహాలను నిర్మించాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పలు సందర్భాలలో సూచించారని, అలాగే సీఎం కూడా అనేక సందర్భాలలో గిరిజన ప్రాంతాలలో అభివృద్ధి, ముఖ్యంగా వారి నివాస గృహాల నిర్మాణంపై అనేక సూచనలు చేశారని చెప్పారు. అడవులను నమ్ముకొని జీవించే గిరిజనులలో చెంచులు ఒక జాతి అని, చిన్నచిన్న గుడిసెలు తప్ప వీరికి పక్కా ఇల్లు ఎలా ఉంటుందో ఊహకు అందని విషయమని చెప్పారు. అందుకే వీరు జీవించే ప్రదేశంలోనే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దశాబ్దాలుగా ఏ ప్రభుత్వం ఈ దిశగా ఆలోచన కూడా చేయలేదన్నారు.



ఉట్నూరు ఐటీడీఏ పరిధిలో ఆసిఫాబాద్ 3,551, బోథ్ 695, ఖానాపూర్ 1,802, సిర్పూర్ 311, ఆదిలాబాద్ 1,430, బెల్లంపల్లి 326, భద్రాచలం పరిధిలో అశ్వరావుపేట 105, మున్ననూర్ చెంచు స్పెషల్ ప్రాజెక్ట్‌లో అచ్చంపేట్ 518, మహబూబ్‌నగర్ 153, పరిగి 138, తాండూర్ 184 ఇళ్లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ ఏడాది ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని, అయితే ఐటీడీఏ పరిధిలోని గిరిజన నియోజకవర్గాలకు అదనంగా 500 నుంచి 700 ఇండ్లు ఇవ్వాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కొలిక్కి వచ్చిందని, ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇళ్లకు గాను 20 శాతం ఇళ్లను బఫర్ కింద పెట్టుకోవడం జరుగుతుందన్నారు. పట్టణ ప్రాంతాల్లో ముఖ్యంగా జీహెచ్ఎంసీ పరిధిలో ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టిసారించినట్లు తెలిపారు. మురికి వాడల్లో జీవనం కొనసాగిస్తున్న పేదలు అక్కడే ఉండడానికి ఇష్టపడుతున్నారని, హైదరాబాద్‌కు దూరంగా ఇళ్లు నిర్మించి ఇస్తే తీసుకోవడానికి ఆసక్తి చూపడం లేదన్నారు. గత ప్రభుత్వం కొల్లూరులో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తే వాటిని తీసుకోవడానికి ఎవరూ ముందుకు రావడం లేదన్నారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని పేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్న ప్రాంతంలోనే జీ ప్లస్ త్రీ పద్ధతిలో అపార్ట్‌మెంట్లు నిర్మించాలని భావిస్తున్నట్లు తెలిపారు.



## నోరుజారిన పాకిస్తాన్ నటికి షాక్

పాకిస్తాన్ నటి మావ్రా హోకేన్‌కు షాక్ తగిలింది. సూపర్ హిట్ మూవీ 'సనమ్ తేరీ కసమ్' సీక్వెల్ నుంచి తొలగిస్తూ నిర్మాణ సంస్థ నిర్ణయం తీసుకున్నది. సనమ్ తేరి కసమ్ ` 2016లో విడుదలైన హిందీ రొమాంటిక్ డ్రామా చిత్రమిది. ఈ సినిమాతోనే తెలుగు నటుడు హర్షవర్ధన్ రాణే, పాకిస్తాన్ నటి మావ్రా హుస్సేన్ హీరో, హీరోయిన్లుగా బాలీవుడ్ లోకి అడుగుపెట్టారు. అప్పట్లో ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద అంతగా ప్రభావం చూపకపోయినా.. ఇటీవల రీరిలీజ్‌లో మాత్రం విశేషమైన ఆదరణ దక్కించుకుంది. బాక్సాఫీస్ వద్ద ఏకంగా రూ. 41 కోట్ల రేంజ్ లో వసూళ్లను కొల్లగొట్టింది. మరోసారి వారిద్దరినీ జంటగా చూడాలని ఆశపడుతున్నారు. అయితే హీరో హర్షవర్ధన్ రాణే `సనమ్ తేరి కసమ్ 2 ` సినిమా ఆఫర్‌ను తాజాగా తిరస్కరించారు. హీరోయిన్ గా మావ్రా హుస్సేన్ ఉంటే తాను నటించనంటూ నిర్మొహమాటంగా చెప్పేశారు హర్షవర్ధన్. ఇందుకు కారణం లేకపోలేదు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్‌పై ఆపరేషన్ సింధూర్ పేరుతో భారత్ ప్రతీకారం తీర్చుకున్న సంగతి తెలిసిందే. అయితే ఆపరేషన్ సింధూర్ పాక్ నటి అయిన మావ్రా హుస్సేన్ నోరు జారారు. `భారత్ దాడిని ఖండిస్తున్నాను. నిర్దోషులు ప్రాణాలు కోల్పోయారు. అల్లా మీకు జ్ఞానం ప్రసాదించాలి` అంటూ ఆమె వ్యాఖ్యలు చేశారు.ఈ వ్యాఖ్యలను తప్పుబట్టిన హర్షవర్ధన్ రాణే.. మావ్రా హుస్సేన్‌కు బిగ్ షాక్ ఇచ్చారు. `నా దేశం గురించి చేసిన ప్రత్యక్ష వ్యాఖ్యలను చదివిన తర్వాత నేను ఒక నిర్ణయం తీసుకున్నాను. గతంలో యాక్ట్ చేసిన వారే ఇప్పుడు కూడా యాక్ట్ చేసే అవకాశం ఉంటే.. సనమ్ తేరి కసం పార్ట్ 2లో నేను నటించను` అంటూ హర్షవర్ధన్ ఇన్‌స్టా స్టోరీ పెట్టాడు. అలాగే మరొక పోస్ట్ లో `ఏ దేశానికి చెందిన నటులైన నేను గౌరవిస్తాను.. కానీ నా దేశాన్ని చులకన చేస్తే సహించలేను. నీ దేశానికి మద్దతుగా నిలవడం మంచిదే.. కానీ పక్క దేశంపై విషం జల్లడం సరికాదు` అంటూ మావ్రా హుస్సేన్ కు హర్షవర్ధన్ గట్టి కౌంటర్ ఇచ్చారు.



## పాన్ ఇండియా చిత్రాలు ఒక స్కాం

ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ మరోసారి తన వ్యాఖ్యలతో కొత్త వివాదానికి తెరలేపాడు. ఇటీవల వస్తున్న పాన్ ఇండియా చిత్రాలు అనేవి ఒక పెద్ద స్కాం అని చెప్పారు. "పాన్ ఇండియా అనే మాట తప్పుడు ఆశ చూపుతుంది. ఒక్క సినిమా తయారికి ఏళ్ల సమయం పడుతుంది. అందులో వేలాది మంది జీవితం ముడిపడి ఉంటుంది. అయినా సినిమాపై ఖర్చయ్యే మొత్తం, వాస్తవం కాదు. బడ్జెట్ ఎక్కువ, కాని ఆ మొత్తాన్ని అసలు సినిమా కష్టానికి ఖర్చుపెట్టరు. అలంకారిక సెట్లు, హెవీ విజువల్స్ మీదే ఖర్చవుతుంది. ఇలాంటి సినిమాలు విజయం సాధించేది ఒక్క శాతం మాత్రమే. 90% సినిమాలు డబ్బు వృధా చేస్తాయని అభిప్రాయపడ్డారు. అలానే అనురాగ్ ఇటీవల కనిపించిన ట్రెండ్ గురించి మాట్లాడు తూ, "ఒక సినిమా హిట్టైతే, అందరూ అదే తీరులో ప్రయత్నిస్తారు. 'యూరి' విజయం తర్వాత అందరూ దేశ భక్తి సినిమాలపై పడ్డారు."బాహుబలి తర్వాత, ప్రతి హీరోతో పాన్ఇండియా ప్రయత్నాలు మొదలయ్యాయి. 'కేజీఎఫ్' విజయవంతం కాగానే, దాన్ని మిక్స్ చేసిన స్టైల్ తీసుకొచ్చారు," అని అన్నారు. ఈ రకమైన అనుకరణ వల్ల అసలు కథలు చనిపోతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

టాలీవుడ్ క్రేజీ బ్యూటీ శ్రీలీల. తెరపై సహజమైన నటనతో అదిరిపోయే స్టెప్పులతో కుర్రకారుని ఉర్రూతలూగించే కథానాయిక. తాను బాలీవుడ్‌లో కార్తిక్ ఆర్యన్‌తో కలిసి ఓ సినిమాలో నటిస్తున్న సంగతి తెలిసిందే.

## బాలీవుడ్‌లో మరో ఛాన్స్


ఇప్పుడు ఆమె మరో హిందీ ప్రాజెక్టుకు ఓకే చెప్పినట్లు సమాచారం. విక్రాంత్ మాస్సే, లక్ష్య ప్రధాన పాత్రల్లో 'దోస్తానా 2' రూపొందుతున్నట్లు కొన్ని రోజులుగా టాక్ వినిపిస్తుంది. కరణ్ జోహార్ నిర్మాత. ఇప్పుడీ చిత్రంలో కథానాయికగా శ్రీలీలను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం దీని గురించి ఆమెతో చర్చలు చేస్తున్నారని.. అన్నీ అనుకున్నట్లుగా జరిగితే త్వరలో ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించనున్నారని చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం శ్రీలీల జాబితాలో 'మాస్ జాతర', 'పరాశక్తి' తదితర చిత్రాలు ఉన్నాయి.





## నందమూరి వారసుడి ఎంట్రీ

నందమూరి కుటుంబం నుంచి మరో వారసుడు సినీ రంగంలోకి అడుగు పెట్టాడు. నందమూరి హరికృష్ణ మనవడు, జానకిరామ్ కుమారుడు తారక రామారావు హీరోగా నటించనున్న తాజా చిత్రం సోమవారం పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవానికి నందమూరి ఫ్యామిలీతో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ సినిమాకు వై.వి.ఎస్. చౌదరి దర్శకత్వం వహిస్తున్నారు. న్యూ టాలెంట్ రోర్స్ బ్యానర్‌పై ఆయన భార్య గీత నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. తారక రామారావుకు జోడీగా తెలుగమ్మాయి వీణారావు హీరోయిన్ పాత్ర పోషిస్తుంది. వీరిద్దరినీ తెలుగు సినీ ప్రేక్షకులకు పరిచయం చేయనున్నారు డైరెక్టర్ వై.వి.ఎస్. చౌదరి. నారా భువనేశ్వరి హీరోహీరోయిన్లపై క్లాప్ కొట్టి సినిమా ప్రారంభించారు. ఈ చిత్రం కథా నేపథ్యం 1980 కాలం నాటిదిగా ఉంటుందని సమాచారం. తెలుగు భాష, హైందవ సంస్కృతి విశిష్టతను ఈ చిత్రంలో ప్రధానంగా ప్రస్తావించనున్నారు. ఈ సినిమా బలంగా నిలిచే అంశం దాని నేపథ్యమేనని దర్శకుడు వై.వి.ఎస్. చౌదరి తెలిపారు.



## "మళ్లీ మొదలైంది.. ఈసారి ముగిద్దాం"

పవన్ కల్యాణ్ మూవీ రిలీజ్ అంటే ఫ్యాన్స్ ఊగిపోతారు. ఆయన రాజకీయాల్లో బిజీగా ఉన్నప్పటికీ సిల్వర్ స్క్రీన్ పైనే చూడాలని ఎక్కువ మందిఆశపడుతుతుంటారు. అందుకే ఆయన రాజకీయ సభలు పెట్టినా, ఎక్కడ సమావేశాలు ఏర్పాటు చేసినా సీఎం.. సీఎం అంటూ నినాదాలతో పాటు మరో నినాదం కూడా జోరుగా వినిపిస్తుంది. అయితే పవన్ కల్యాణ్ హీరోగా దర్శకుడు సుజీత్ తెరకెక్కిస్తున్న సినిమా 'ఓజీ' . ఈ సినిమా ప్రకటన వెలువడినప్పటి నుంచే అటు అభిమానుల్లో, ఇటు ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. అయితే, పవన్ రాజకీయంగా బిజీగా ఉండడంతో చిత్రీకరణ వాయిదా పడుతూ వస్తున్న విషయం తెలిసిందే. షూటింగ్ పునఃప్రారంభమైందంటూ ఫ్యాన్స్‌కు తాజాగా గుడ్‌న్యూస్ వినిపించింది 'ఓజీ' టీమ్. "మళ్లీ మొదలైంది.. ఈసారి ముగిద్దాం" అనే క్యాప్షన్‌తో త్వరలోనే చిత్రీకరణ పూర్తి చేయనున్నట్టు హింట్ ఇచ్చింది. షూటింగ్‌కు సంబంధించిన ఫొటోను విడుదల చేసింది. గ్యాంగ్‌స్టర్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న 'ఓజీ'లో పవన్ కల్యాణ్ సరసన ప్రియాంకా మోహన్ నటిస్తున్నారు. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ విలన్. మరోవైపు, కొన్ని రోజుల క్రితమే 'హరిహర వీరమల్లు' చిత్రీకరణ పూర్తి చేశారు పవన్ కల్యాణ్. ఈ సినిమా జూన్,జులైలో బాక్సాఫీసు ముందుకొచ్చే అవకాశాలున్నాయి.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, #6-31880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459, email id : prajakshetram1@gmail.com, https://prajakshetram.in, RNI NO. TELTEL/12330